

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 4, మే 2026 16 పేజీలు




# అటకెక్కిన విచారణ..!

అటవీ భూములను ప్రైవేట్ పరం చేసేలా పనిచేసిన కలెక్టర్‌పై చర్యలు శూన్యం

పైపెచ్చు ప్రధాన శాఖల్లో పోస్టింగ్‌లు, మళ్లీ కలెక్టర్‌గా పోస్టింగ్

జయశంకర్ భూపాలపల్లి మాజీ కలెక్టర్ భవేష్‌మిశ్రాపై విచారణ మరిచిన ప్రభుత్వం

అటవీ భూముల వ్యవహారంలో సుప్రీం ఆదేశించిన భూపాలపల్లి మాజీ కలెక్టర్‌పై చర్యలేవీ?

సుప్రీం విధించిన రూ. 5లక్షల ఫైన్‌ను ప్రభుత్వ సోమ్ముతో చెల్లింపు ?

అధికార దన్నుతో విచారణను అడ్డుకుంటున్నట్లు ఆరోపణలు.

2లో

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, మే 3ః అటవీ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయాలని ప్రయత్నించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ కలెక్టర్ భవేష్ మిశ్రాపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం అభాయహస్తంలో ఆదుకుంటుంది. సుప్రీంకోర్టు ఆదేశించినా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు విచారణ జరిపి చర్యలు తీసుకోవడంలో జరుగుతున్న జాప్యంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కలెక్టర్‌గా విధులు నిర్వహించి.. వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన ఆయన.. 2024 జూన్‌లో జిల్లా నుంచి బదిలీ అయ్యి ఐటీ శాఖలో అప్రాధాన్యత పోస్ట్‌లో కొనసాగి... తరువాత ప్రభుత్వ పెద్దల ఆశీస్సులతో పలుశాఖలో పనిచేసి ఇటీవల నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా పోస్టింగ్ పొందారు.**


















# అకాల వర్షం.. అపార నష్టం..

2లో



–అకాల వర్షంతో అతాలకుతలమైన జిల్లా ప్రజలు

–కొనుగోలు కేంద్రాల్లో తడిసిన దాన్యం

–గాలిదుమారానికి కూలిన ఇల్లు, విద్యుత్ స్థభాలు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గాలిదూమారంతో కూరిసన అకాల వర్షానికి జిల్లా ప్రజలు అతలాకుతలమైయ్యారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో దాన్యపు రాశులు తడిసి ముద్దైయ్యాయి. మహబూబాబాద్ నుండి భద్రాచలం వెల్లే రహదారులపై చెట్లు, విద్యుత్ స్థంభాలు కూలడం తో వానదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# అటకెక్కిన విచారణ....!

అటవీ భూములను ప్రైవేట్ పరం చేసేలా పనిచేసిన కలెక్టర్‌పై చర్యలు శూన్యం

పైపెచ్చు ప్రధాన శాఖల్లో పోస్టింగ్‌లు, మళ్లీ కలెక్టర్‌గా పోస్టింగ్

జయశంకర్ భూపాలపల్లి మాజీ కలెక్టర్ భవేష్‌మిశ్రాపై విచారణ మరిచిన ప్రభుత్వం

అటవీ భూముల వ్యవహారంలో సుప్రీం ఆదేశించిన భూపాలపల్లి మాజీ కలెక్టర్‌పై చర్యలేవీ?

సుప్రీం విధించిన రూ. 5లక్షల ఫైన్‌ను ప్రభుత్వ సోమ్ముతో చెల్లింపు ?

అధికార దన్నుతో విచారణను అడ్డుకుంటున్నట్లు ఆరోపణలు....



**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, మే 3ః** అటవీ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయాలని ప్రయత్నించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ కలెక్టర్ భవేష్ మిశ్రాపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం అభాయహస్తంలో ఆదుకుంటుంది. సుప్రీంకోర్టు ఆదేశించినా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు విచారణ జరిపి చర్యలు తీసుకోవడంలో జరుగుతున్న జాప్యంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కలెక్టర్‌గా విధులు నిర్వహించి.. వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన ఆయన.. 2024 జూన్‌లో జిల్లా నుంచి బదిలీ అయ్యి ఐటీ శాఖలో అప్రాధాన్యత పోస్ట్‌లో కొనసాగి... తరువాత ప్రభుత్వ పెద్దల ఆశీస్సులతో పలుశాఖలో పనిచేసి ఇటీవల నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా పోస్టింగ్ పొందారు.

## అటవీ భూమిని ప్రైవేట్ పరం చేసే పన్నగం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొంపల్లి శివారు సర్వే నెం. 171లో రిజర్వ్ ఫారెస్ట్‌కు చెందిన 777.24 ఎకరాల భూమి ఉండగా ఇందులో దాదాపు రూ. 500 కోట్ల విలువైన 106.34 ఎకరాల భూమి అటవీ శాఖ, ప్రైవేట్ వ్యక్తుల మధ్య వివాదంలో ఉంది. దీనిపై ఎప్పటి నుంచో సుప్రీంకోర్టులో కేసు నడుస్తోంది. కేసు విచారణలో ఉండగానే అప్పటి కలెక్టర్ భవేష్ మిశ్రా ప్రైవేటు వ్యక్తులకు అనుకూలంగా అఫిడవిట్ ఇచ్చారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు 2023 రాష్ట్ర ప్రభుత్వం నుంచి నివేదిక కోరడంతో అప్పటి సీఎస్ శాంతికుమారి.. భవేష్ మిశ్రా ఇచ్చిన అఫిడవిట్‌ను వెనక్కి తీసుకున్నారు. దీంతో 106.34 ఎకరాల భూమి అటవీ శాఖకు చెందినదే అని సుప్రీంకోర్టు 2024 ఏప్రిల్ 18వ తేదీన తీర్పు వెలువరించింది. సదరు కలెక్టర్‌తో పాటు అప్పుడు భూపాలపల్లి ఆర్డీవోగా పనిచేసిన శ్రీనివాస్, సర్వే ల్యాండ్స్ అండ్ రికార్డ్స్ ఏడీ సుదర్శన్, భూపాలపల్లి తహసీల్దార్‌గా పనిచేసిన ఇక్బాల్ కూడా భూ వ్యవహారంలో పాత్రధారులుగా ఉన్నారు. వీరందరితో పాటు ప్రభుత్వానికి సుప్రీంకోర్టు రూ. 5లక్షల చొప్పున జరిమానా విధించింది. ప్రైవేట్ వ్యక్తుల నుంచి భవేష్ మిశ్రాకు పెద్దమొత్తంలో లబ్ది చేకూరినట్లు అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. దీంతో పాటు మంజూర్‌నగర్‌లోని గోరంట్ల కుంట శిఖం సర్వే నెం. 209లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా ఆయన చూసీచూడనట్లు వ్యవహరించినట్లు ఆరోపణలున్నాయి. శిఖం భూమిలో అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు అనుమతి ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులు కోరినప్పటికీ.. భవేష్ మిశ్రా పట్టించుకోకపోవడంతో అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. ఆ కేసు విచారణలో ఉంది. డీఎంఎఫ్‌టీ నిధులను భవేష్ మిశ్రా దుర్వినియోగం చేసినట్లు ఇటీవల హత్యకు గురైన సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి దాఖలు చేసిన ఆర్టీఐ ద్వారా తేటతెల్లమైంది.

## చర్యలు మరిచి కీలక పోస్టింగ్స్‌లో భవేష్‌కు స్థానం

రూ. 500 కోట్లు విలువచేసే అటవీ భూమిని ప్రైవేట్‌పరం చేసి ఎకోసిస్టంను దెబ్బతీసే ప్రయత్నం చేసిన భవేష్‌మిశ్రాపై చర్యలు తీసుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు మరిచి కీలక శాఖల్లో పోస్టింగ్స్ ఇస్తుండటం జిల్లా వాసులను, పర్యావరణ ప్రేమికులను విస్మయానికి గురి చేస్తోంది. ప్రైవేట్ వ్యక్తులకు అటవీభూమిని ధారాధాత్తం చేసేలా వ్యవహరించిన భవేష్ మిశ్రా చర్యలను జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ రాజేష్ బిందాల్‌లతో కూడిన ధర్మాసనం తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వంను చీవాట్లు పెట్టింది. దీంతో అప్పటి సీఎస్ శాంతికుమార్ కలెక్టర్ ఇచ్చిన అఫిడవిట్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు తెలుపడంతో.... 2024 ఏప్రిల్ 18 అటవీశాఖకు సుప్రీం అనుకూలంగా తీర్పు ఇచ్చి కేసు నెం 4154/2023ను డిజిటల్ లైబ్రేరిలో పొందుపర్చింది. సుప్రీంలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క పరువుపోయేలా వ్యవహరించిన భవేష్‌మిశ్రాపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం చర్యలు మరిచి ప్రాధాన్యత పోస్టింగ్స్‌లో నియమిస్తుండటంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మండలి చీఫ్ విప్ సహకారంతో చక్రం తిప్పిన భవేష్ మిశ్రా.. ఇప్పటి ప్రభుత్వంలోనూ ఓ కీలక మంత్రి ఆశీర్వాదంతో ముఖ్యమైన శాఖల్లో విధులు నిర్వహిస్తూ.. అధికారాన్ని ఉపయోగించి తనపై విచారణ జరగకుండా చూసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. మరోవైపు సుప్రీం విధించిన రూ. 5లక్షల ఫైనను కుడా జయశంకర్ భూపాలపల్లి సంబంధించిన ప్రభుత్వ ఖాతా నుంచే చెల్లించినట్లు సమాచారం. అటవీ భూముల అన్యాక్రాంతంకు సహకరించిన భవేష్‌మిశ్రాపై ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.





# ఇసుక పాలసీ సెగ రోడ్డెక్కిన కార్మికులు.

## నాలుగు నెలలుగా ఉపాధి కోల్పోయామని కార్మికుల ధర్నా

**వర్ధన్నపేట/మే 3 ప్రభాత వార్త :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇసుక విధానం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వేలాది కార్మికుల కుటుంబాల్లో ఆందోళన నింపింది. తమ ఉపాధిని దెబ్బతీసేలా ఉన్న ప్రభుత్వ నిర్ణయాలకు నిరసనగా, ఆదివారం నాడు వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ జాతీయ రహదారి 563 వద్ద ఆకేరు వాగు పరివాహక మండలాల అయిన వర్ధన్నపేట,ఐనవోలు ,పర్వతగిరి మండలాల వివిధ గ్రామాల ఇసుక కార్మికులు భారీ ఎత్తున మెరుపు ధర్నా చేపట్టారు.ఎమ్మెల్యే , కలెక్టర్ హామీ ఇచ్చే వరకు కదిలేది లేదుధర్నా సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ, కార్మికులు వెనక్కి తగ్గలేదు. స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ,జిల్లా కలెక్టర్ స్వయంగా వచ్చి తమ సమస్యపై స్పష్టమైన హామీ ఇవ్వాలని, అప్పటి వరకు ధర్నా విరమించే ప్రసక్తే లేదని కార్మికులు భీష్మించుకు కూర్చున్నారు.

## జీవనోపాధి కోల్పోయామంటూ ఆవేదన

ఆకేరు వాగు పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు దశాబ్దాలుగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను రవాణా చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే, ఇటీవల ప్రభుత్వం ఇసుక రవాణాపై కఠిన ఆంక్షలు విధించడంతో పాటు, స్థానిక రవాణాను కట్టడి చేయడాన్ని కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రభుత్వ మొండి వైఖరి వల్ల వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. మాకు వేరే ఉపాధి మార్గం లేదు. ఇసుక రవాణానే నమ్ముకున్న మా పొట్ట కొట్టడం న్యాయం కాదని ,ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నామని ప్రైవేట్ ఫైనాన్స్, నెల నెలా చిట్టీలు కట్టడానికి ఇబ్బందులు పడుతూ , ఉపాధి కోసం హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వలస వెళ్లాలంటే భార్య పిల్లలతో వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయని పొట్ట కూటికోసం ఇబ్బందులు పడుతున్నామని , ప్రభుత్వం తక్షణమే స్పందించి తమకు ఉపాధి కల్పించాలని లేదా పాత పద్ధతిలోనే ఇసుక రవాణాకు అనుమతించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఉప్పర పల్లి క్రాస్ వద్ద ఆకేరు పరివాహక కార్మికులు జాతీయ రహదారి 563 పై బైఠాయించడంతో వరంగల్‌ఖమ్మం జాతీయ పై ట్రాఫిక్ జామ్ అవడంతో వర్ధన్నపేట ఎస్.ఐ సాయిబాబు, పర్వతగిరి ఎస్.ఐ ప్రవీణ్ ,ఐనవోలు పోలీసులు సిబ్బందితో ధర్నా చేస్తున్న కార్మికులను చెదరగొట్టి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# నీట్ పరీక్ష ప్రశాంతం

**వరంగల్ సిటి మే3 ప్రభాతవార్త** వరంగల్ సీకేఎం కాలేజీలో ఆదివారం నిర్వహించిన నీట్ 2026 అర్హత పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.ఈ పరీక్షకు మొత్తం 323 మంది అభ్యర్థులు హాజరు కాగా ముగ్గురు అభ్యర్థులు గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్ష సమయానికి అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి చేరుకొని మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంతంగా పరీక్షలు రాసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారుల సహకారం, పరీక్ష కేంద్రాల వద్ద 144(163)అమలు నడుమ పరీక్ష సజావుగా జరిగినట్లు తెలిపారు.




# అకాల వర్షం.. అపార నష్టం..

-అకాల వర్షంతో అతలాకుతలమైన జిల్లా ప్రజలు

-కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

-గాలిదుమారానికి కూలిన ఇల్లు, విద్యుత్ స్థంభాలు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లాలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గాలిదుమారంతో కూరిసిన అకాల వర్షానికి జిల్లా ప్రజలు అతలాకుతలమైయ్యారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో దాన్యపు రాశులు తడిసి ముద్దయ్యాయి. మహబూబాబాద్ నుండి భద్రాచలం వెల్లే రహదారులపై చెట్లు, విద్యుత్ స్థంభాలు కూలడం తో వానదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో సమీపంలో ఒ బట్టల షాప్ గాలిదుమారానికి పైకప్పు లేచి రోడ్డుపై పడిడడంతో ప్రజలు భయాందోళనకు గురైయ్యారు. ముఖ్యంగా అకాల వర్షానికి రైతంగాం తీవ్ర ఇబ్బందుల్లో కూరకపోయింది. చేతికందవచ్చిన పంట తీరా విక్రయించే సమయంలో అకాల వర్షంతో తమ దాన్యం నీటిపాలైందని రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన సమయంలోనే దాన్యంను కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తే ఇతంటి దుస్థితి ఏర్పడేది కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ నిర్లక్ష్యమేనని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కొనుగోలు కేంద్రాల్లో తడిసిన దాన్యంను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు టార్పలిన్లు అందజేసినా సంబందిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొనుగోలు కేంద్రాలకు టార్పలిన్లు ఇవ్వకపోవడంతో కేంద్రంలోని దాన్యం తడిసి ముద్దయిందని టార్పలిన్లు ఇచ్చి ఉంటే కొంతమేర అయిన నష్టం తగ్గేదని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న టార్పలిన్లు అసలు ఎమవుతున్నాయని, ఎటు పోతున్నాయని రైతులకు ఎందుకు అందడం లేదని సంబందిత అధికారులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో రాళ్ల వర్షం పడింది.

## -స్పందించిన అధికార యంత్రాంగం:

అకాల వర్షం, గాలిదుమారానికి పట్టణంలోని పలు ఇళ్ళు, విద్యుత్ స్థంభాలు నెలకొరుడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తక్షణమే స్పందించిన జిల్లా పోలీస్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని జెసిబి సహాయంతో రోడ్డుపై పడ్డ ఇంటి కప్పును పక్కకు తొలగించారు. విద్యుత్ స్థంభాలు నెలకొరుగడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. అకాల వర్షానికి జిల్లాలో ఆస్తి, ప్రాణ నష్టం సంభవించడంతో రాబోయే రోజుల్లో మరెలా ఉండబోతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




## ప్రకటన

ఇందు మూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా!

**1) శ్రీ అల్లూరి రఘురామ బౌరవ తండ్రి: కీ॥శే॥ అల్లూరి హరినాథరావు,** వయస్సు: 59 సం॥, వృత్తి: అడ్వకేట్,నివాసం: ఇంటి నెం. 2-1-302/4/1, ఫ్లాట్‌నెం.67, రోడ్డు నెం.7 సి,మమతానగర్, నాగోల్ బండ్లగూడ, హయత్ నగర్, కె.వి. రంగారెడ్డి జిల్లా, తెలంగాణ **2) శ్రీమతి యస్.పి. సుజాత, తండ్రి: కీ॥శే॥ అల్లూరి హరినాథరావు,** వయస్సు: 55 సం॥, వృత్తి: గృహిణి,నివాసం: ఫ్లాట్ నెం. 202, ఐడియా బ్రిగెడ్, ఆర్.కె.పురం, సరూరనగర్, కె.వి. రంగారెడ్డి జిల్లా, తెలంగాణ **3) శ్రీమతి మదిరాజు దుర్గారాణి తండ్రి: కీ॥శే॥ అల్లూరి హరినాథరావు,** వయస్సు: 63 సం॥, వృత్తి: గృహిణి, నివాసం: ఇ.నెం. 1-180 గ్రా॥ కొదవటికల్లు, మం: చందర్లపాడు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు **4) శ్రీ అల్లూరి రవీందర్ అప్పవన్, తండ్రి: కీ॥శే॥ అల్లూరి హరినాథరావు,** వయస్సు: 57 సం॥, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: ఇ.నెం. 2-48/3, ఇబ్రహీంపట్నం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ గారల స్వంత యాజమాన్య హక్కు భుక్తంలో గల ఖాళీ స్థలము సర్వే నెం.418 సి(కొత్తది) 517 (పాతది), రెవెన్యూ కాలనీ రోడ్డు నెం.4, వడ్డేపల్లి రెవెన్యూ గ్రామ పరిధి, హన్మకొండ జిల్లా & పట్టణం, తెలంగాణ, నా క్లయింట్ **శ్రీమతి గట్ల తన్మయి భర్త: గట్ల భాస్కర్ అలియాస్ భాస్కర్‌రెడ్డి,** వయస్సు: 33 సం॥, వృత్తి: గృహిణి,నివాసం: ఇ.నెం1-38, కన్నారావుపేట, నల్లబెల్లి మండలం, హన్మకొండ జిల్లా గారు కొనుగోలు చేయు సమ్మతించి విక్రయ అగ్రిమెంట్ ఏర్పరుచుకొననైనది. కావున షెడ్యూల్ దాఖలా ఆస్తిపై ఎవరికీ గాని ఎలాంటి అభ్యంతరములు గాని, క్లెయిములు గాని, ఆక్షేపణలు గాని ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన ఏడు (7) రోజులలోపు తగిన సాక్ష్యాధారాలతో ఈ దిగువ తెలిపిన అడ్రసుకు తెలుపగలరు. లేనిచో ఇందు షెడ్యూల్ దాఖలా గల ఆస్తిపై ఎవరికీ ఎలాంటి అభ్యంతరము, ఆక్షేపణలు గాని మరియు ఎలాంటి క్లెయిములు గాని లేవని భావించి ఇందు షెడ్యూల్ దాఖలా గల ఆస్తిని నా క్లయింట్ రిజిస్ట్రేషన్ చేయించుకొనగలరు తదుపరి వచ్చు క్లెయిములు చెల్ల నేరవు.

**షెడ్యూలు:** ఖాళీ స్థలము సర్వే నెం.481 సి(కొత్తది) 517 (పాతది), రెవెన్యూ కాలనీ రోడ్డు నెం.4, వడ్డేపల్లి రెవెన్యూ గ్రామ పరిధి, హన్మకొండ జిల్లా & పట్టణం 1) అల్లూరి రఘురామ బౌరవ గారి భూమి హద్దులు: ఉత్తరం : విస్తీర్ణము: 89.64 చ॥గ॥ లేదా 74.94 చదరపు మీటర్లు ఇ.నెం. 1-7-412, దక్షిణము: 30ఫీట్ల రోడ్డు, తూర్పు: నాల్గవ పార్టీ అల్లూ రవీంద్ర అప్పవన్ గారి ఖాళీ స్థం పడమర: ఆరవ పార్టీ యస్.పి. సుజాత గారి ఖాళీ స్థలము. 2) యస్.పి. సుజాత గారి భూమి హద్దులు: విస్తీర్ణము: 89.64 చ॥గ॥ లేదా 74.94 చదరపు మీటర్లు ఉత్తరము: ఇ.నెం. 1-7-411, దక్షిణము: 30ఫీట్ల రోడ్డు తూర్పు: మూదవపార్టీ అల్లూరి రఘు రామ బౌరవ గారి ఖాళీ స్థలము పడమర: ఐదవపార్టీ మాదిరాజు దుర్గారాణి గారి ఖాళీ స్థలము.

3) శ్రీమతి మద్దిరాజు దుర్గారాణి గారి భూమి హద్దులు: విస్తీర్ణము: 89.64 చ॥గ॥ లేదా 74.94 చదరపు మీటర్లు ఉత్తరము: ఇ.నెం. 1-7-411, దక్షిణము: 30ఫీట్ల రోడ్డు తూర్పు: ఆరవవపార్టీ యస్.పి. సుజాత గారి ఖాళీ స్థల భాగము, పడమర: టి.రామలింగం గారి అపార్ట్‌మెంట్

4) శ్రీ అల్లూరి రవీందర్ అప్పవన్ గారి భూమి హద్దులు:విస్తీర్ణము: 89.64 చ॥గ॥ లేదా 74.94 చదరపు మీటర్లు ఉత్తరము: ఇ.నెం. 1-7-412, దక్షిణము: 30ఫీట్ల రోడ్డు తూర్పు: కె.సత్యనారాయణ గారి స్థలము పడమర: మూదవపార్టీ అల్లూరి రఘు రామ బౌరవ గారి ఖాళీ స్థలము

మొత్తం విస్తీర్ణము: 358 చ॥గ॥

నా క్లయింట్ కోరిక మేరకు ఈ ప్రకటన జారీ చేయనైనది.

ఇట్లు, సం/- **చింతా సాంబశివరావు,**
బి.కాం., బి.సి.జె. యల్.యల్.బి
అడ్వకేట్

తేది: 01.05.2026 | ఇంటి నెం. 1-9-857, పోస్టల్ కాలనీ, సుబేదారి
స్థలము: హన్మకొండ | హన్మకొండ పట్టణం & జిల్లా సెల్: 99893 95948

# వైభవంగా ప్రారంభమైన బీరప్ప-కామరాతి కళ్యాణ మహోత్సవాలు

**రఘునాథపల్లి, మే 3 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలం కోడూరు గ్రామంలో బీరప్ప-కామరాతి కల్యాణ మహోత్స వాలు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. కురుమల ఆరాధ్య దైవమైన బీరప్పస్వామి కల్యాణ వేడుకల్లో భాగంగా మొదటిరోజు ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా

వైభవంగా మైలపోలు గంగ స్నానానికి లింగాలు ఉత్స వాల్లో భాగంగా ఆదివారం ఉదయం దేవతామూర్తులకు బోనంసమర్పించి, స్వామివారి మైలపోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బీర్ల విన్యాసాలు, డోలువాయిద్యాల నడుమ లింగాలను గంగమ్మ చెంతకు తీసుకెళ్లారు. గంగస్నానం అనంతరం తిరిగి కల్యాణ వేదికకు చేరుకున్న బీర్లవారికి మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. -



## నేడే ప్రధాన కల్యాణ ఘట్టం..:

సోమవారం ఉదయం బీరప్ప -కామరాతి కళ్యాణమహోత్స వం కన్నుల పండువగా జరగనున్నట్లు ఉత్స వకమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకను వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామాలనుంచి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశంఉంది.

ఈ కార్యక్రమంలోకురుమ కుల పెద్దమనుషులు కర్రె రాములుకురుమ, పూజారి గోరిగ యాదగిరి కురుమ,మాజీ సర్పంచ్ జోగు గట్టయ్య కురుమ,మాజీ ఎంపీటీసీ గొరిగ భాస్కర్,కమిటీ కోశాధికారి సానిక ఉమేందర్, సభ్యులు కొలుపుల వెంకన్న, భూషకుమార్, సానిక చంద్రయ్య, రేగు భాస్కర్, కౌడ వినోద్, మంగ సోమయ్య, గొర్రె సోమయ్య, కర్రె యాదయ్య, కోడూరు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, కురుమసంఘం యువకులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ప్రమాదవశాత్తు రెండు గడ్డివాములు దగ్ధం



**చెన్నారావుపేట మే 3 (ప్రభాతవార్త)**

ప్రమాదవశాత్తు గడ్డివాములు దట్టమైన సంఘటన మండలం లోని పాపయ్యపేట గ్రామంలో ఆదివారం నెలకొంది. మధ్యాహ్నం సమయంలో ప్రమాదవశాత్తు మంటలు ఏర్పడడంతో గ్రామానికి చెందిన లింగాల సారంగం అనే రైతుకు చెందిన రెండు గడ్డి వాములు పూర్తిగా దగ్ధమయ్యాయి. మంటలు చెలరేగి, గాలివేగం కారణంగా వేగంగా వ్యాపించి గడ్డి వాములను అంటుకున్నాయి. స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా, అగ్ని తీవ్రత ఎక్కువగా ఉండటంతో అదుపు చేసే లోపే పూర్తిగా కాలిపోయాయి అన్నారు కాలిపోయాయన్నారు. ఈ ప్రమాదంలో రైతుకు సుమారు మూడు ఎకరాల గడ్డివాము కాలిపోవడంతో భారీ నష్టం జరిగిందన్నారు బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు

## ఈతకు వెళ్లిన వికలాంగుడు గల్లంతు

**బచ్చన్నపేట, మే 3 ప్రభాతవార్త :**





ఈతకు వెళ్లిన వికలాంగుడు ప్రమాదవశాత్తు బావిలోపడి మరణించిన సంఘటన బచ్చన్నపేట మండలంలోని రామచంద్రగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం.. రామచంద్రపురం గ్రామంలో చీర కరుణాకర్ అనే వ్యక్తి వికలాంగుడు ఈతకొట్టే క్రమంలో అకస్మాత్తుగా మునిగిపోయి గల్లంతయ్యాడు. ఎంతకు రాకపోవడంతో చనిపోయాడని ప్రజలు తెలియజేశారు. ఇంతవరకు అతని మృతదేహం బయటకు రాలేదు. ఘటన విషయమై గ్రామస్తులు పోలీసులకు సమాచారం తెలియజేయగా సంఘటన స్థలానికి ఎస్ఐ శ్రీకాంత్ చేరుకొని సహాయం చర్యలు ముమ్మరం చేశారు.

## సిద్దేశ్వరస్వామి సన్నిధిలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ప్రత్యేకపూజలు



**బచ్చన్నపేట, మే 3 ప్రభాతవార్త :**

జనగామ మున్సి పల్ చైర్‌పర్స న్ కడకంచి బాలమణి శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా ఆదివారం బచ్చన్నపేట మండలం కొడవటూరు సిద్ధేశ్వరస్వామి సన్నిధిలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న అనంతరం బచ్చన్నపేట కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జనగామ మున్సి పల్ చైర్‌పర్స న్ కడకంచి బాలమణి శ్రీనివాస్ తన జన్మదినం సందర్భంగా పుట్టినరోజు వేడుకలను కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక కాంగ్రెస్ జిల్లా నాయకులు చైర్‌పర్స న్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడిగా నూకల బాల్‌రెడ్డి



**బచ్చన్నపేట, మే 3 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన నూకల బాల్‌రెడ్డిని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ ఘనంగా సన్మానించారు. బచ్చన్నపేట మండలకేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకుడైన బాల్‌రెడ్డికి ఈ గౌరవం దక్కడం ఆనందకరమన్నారు. మండలపార్టీ అధ్యక్షుడిగా సేవలందించిన ఆయనకు ఇప్పుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్ష పదవి రావడంతో బాధ్యత మరింత పెరిగిందన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఈ పదవికి మరింత వన్నె తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడల సిద్దయ్య, బచ్చన్నపేట మండలమైనారిటీ అధ్యక్షుడు ఇస్మాయిల్, మండల మహిళ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, జిల్లా సీనియర్ నాయకులు జిల్లా సందీప్, ఎండీ ఘోష్, నాగిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ఇరుగు ప్రకాష్, తమ్మడపల్లి ఉపసర్పంచ్ గోలకొండ నాగరాజు, ఓబీసీ వెంకట్, గుజ్జల మధు, కడారు నాని, బండారం క్రాంతి, బల్లెపు యాదగిరి, దేవరకొండ రమేష్, అవదూత శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ హరికృష్ణ, రమేష్, సుందర రాములు తదితరులు పాల్గొన్నారు.

## బావిలో గల్లంతైన మృతదేహం లభ్యం

**బచ్చన్నపేట, మే 3 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలకేంద్రానికి చెందిన ఏనుగుల పరశయ్య (ప్రశాంత్) శనివారం స్థానిక రాజన్నబావిలో ఈతకువెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు. పోలీసులు, గ్రామస్థులు, మోటర్ల సహాయంతో బావిలోనీళ్ళుతోడి 16గంటల పాటు శ్రమించి గాలింపుచర్యలు చేపట్టగా చివరకు ప్రశాంత్ ఆచూకీ లభ్యమైంది. యువకుడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా, ప్రశాంత్ మృతిపట్ల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

- అధికారుల హెచ్చరిక..:

బచ్చన్నపేట ఎస్ఐ శికాంత్, సర్పంచ్ ఆల్వాల్ నర్సి ంగరావు యువతకు పలు సూచనలు చేశారు. యువత సరదా కోసం ప్రాణాలను ఫణంగా పెట్టవద్దని, నీటి లోతు తెలియకుండా బావులు, కుంటల్లోకి దిగవద్దని హెచ్చరించారు. ప్రమాదకరమైన జలవనరుల వద్దకు వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వేసవి కాలంలో ఇటువంటి సాహసాలు చేయకూడదని సూచించారు.

## ప్లాస్టిక్ రహిత వివాహ విందు



**నర్సంపేట మే 3 (ప్రభాతవార్త)**

ఆరోగ్యంతో పాటు ప్రకృతిని కాపాడాలని లక్ష్యంతో గ్రామీణ ప్రాంతానికి చెందిన ఓ కుటుంబం వివాహ విందులో ప్లాస్టిక్ వస్తువులను వాడకుండా పలువురికి ఆదర్శంగా నిలిచిన దృశ్యం నర్స ంపేట పట్టణంలో ఆదివారం నెలకొంది మండలంలోని బాంజిపేట కు చెందిన ఐరెడ్డి శ్రీనివాసరెడ్డి తన కుమారుడి రిసెప్షన్ వేడుకలు నర్స ంపేట లోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ఇందులో వచ్చిన అతిథులకు ప్లాస్టిక్ రహిత విస్తారాకు ప్లేట్స్ లో విందుఏర్పాటు చేయడం జరిగింది.వచ్చిన అతిథులు మాట్లాడుతూ పేపర్ ప్లాస్టిక్ ప్లేట్స్ లో కాకుండా విస్తారాకు ప్లేట్స్ లో విందుఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ప్లాస్టిక్ ప్లేట్స్ లో వేడి వేడిభోజనం ఎన్నో అనారోగ్య.. ..సమస్యలతో పాటుక్యాన్స ర్ వ్యాధికి దారితీస్తుందన్నారుపర్యావరణ వేత్త ఎర్రబోయినరాజశేఖర్ మాట్లాడుతూ, దయచేసి ప్రజలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లో వేడివేడి ఆహారం ఉపయోగించవద్దన్నారు. స్టీల్,మట్టి పాత్రలు, విస్తారాకు,రాగి, సిరామిక్ వస్తువులను వాడుతూ మీ ఆరోగ్యాన్నిరక్షించుకోవాలన్నారు..

## మారిన వాతావరణం రైతుల ఆందోళన



**చెన్నారావుపేట మే 3 (ప్రభాతవార్త)**

పొద్దంతా భానుడి ప్రతాపంతో ఎండ తీవ్రత అధికం కాగా సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం లో వచ్చిన మార్పులతో రైతన్నలు ధాన్యాన్ని కాపాడుకునేందుకు ఆందోళనకు గురయ్యారు సాయంత్రం ఓ మోస్తారు గాలివీయగా వాతావరణం చల్లబడింది మండలంలో మొక్కలను ధాన్యం చేతికి రాగా దానిని అమ్ముకునేందుకు రైతులు కొనుగోలు కేంద్రాల్లో రాశులుగా పోశారు ధాన్యం ఎక్కువగా రావడంతో కాంటాలు ఆలస్యం కాగా రైతులు కేంద్రాల వద్ద పడికాబులు కాస్తున్నారు దీనికి తోడు వాతావరణం మారిపోవడంతో ఆరుగాలం సావు చేసి పండించిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు పడరాని పాటలు పడ్డారు పరదాలతో ధాన్యాన్ని కప్పివేగా వరదరాకుండా చర్యలు తీసుకున్నారు కాగా ఇప్పటికైనా కాంటాలు త్వరగా జరిగేలా చూడాలని లేనిపక్షంలో ప్రకృతి ఎప్పుడు ఎలా ఉంటుందో అని రైతులు దిగాల పడుతున్నారు

# కాటారం వార్త

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ ల అందజేత

మహాముత్తారం, మే 3, ప్రభాతవార్త



మండలంలోని వజేనపల్లి మరియు పోలారం గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులు తమ మొబైల్ ఫోన్లను గత పది రోజుల క్రితం వేరువేరు కారణాలవల్ల వారి వద్ద నుండి కోల్పోవడం జరిగినదని, ఇట్టి విషయమై మహాముత్తారం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా అట్టి మొబైల్ ఫోన్ లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనుగొని బాధితులకు ఫోన్లను రికవరీ చేసి ఆదివారం వారిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి అప్పగించడం జరిగినదని ఎస్సై మహేందర్ కుమార్ తెలిపారు. మండలంలో ఎవరైనా ఏ కారణం చేతనైనా వారి మొబైల్ ఫోన్ ని కోల్పోయినట్లయితే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లయితే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి మొబైల్ ను కనుగొని బాధితులకు అప్పగించడం జరుగుతుందని ఈ సందర్భంగా అడవి ముత్తారం ఎస్సై పి. మహేందర్ కుమార్ తెలియజేశారు.

## పలిమెల మండలానికి రూ.70 లక్షల సీఆర్ఆర్(ఎస్.సి కంపోనేంట్) నిధులు

### మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ నేతల కృతజ్ఞతలు

పలిమెల,మే 03,ప్రభాత వార్త:



మండలంలో మోలిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.70 లక్షల సీఆర్ఆర్ (ఎస్.సి కంపోనేంట్) నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో మండలంలోని 8 గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టనున్నారు. ఈ నిధుల సాధనకు కృషి చేసిన మంత్రివర్యులు శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల వారీగా నిధుల వివరాలు దమ్మూర్ - రూ.10 లక్షలు (దమ్మూర్ రూ.5 లక్షలు, తిమ్మేటిగూడెం రూ.5 లక్షలు) లెంకలగడ్డ - రూ.10 లక్షలు మోదేడు - రూ.10 లక్షలు ముకునూరు - రూ.10 లక్షలు నీలంపల్లి - రూ.10 లక్షలు పలిమెల - రూ.10 లక్షలు (పలిమెల రూ.5 లక్షలు, బోడాయిగూడెం రూ.5 లక్షలు) పంకెన - రూ.5 లక్షలు సర్వాయిపేట - రూ.5 లక్షలు మండలంలో మోలిక వసతులకు ఊతం...... మంజూరైన నిధులతో మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం మరియు డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో దీర్ఘకాలంగా నెలకొన్న రోడ్లు, మురుగునీటి సమస్యలకు పరిష్కారం లభించనుంది. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తగ్గడంతోపాటు రాకపోకలు సులభతరం కానున్నాయి.కాంగ్రెస్ తోనే మండల అభివృద్ధి........ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దందెర రాజేందర్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి శ్రీధర్ బాబు చొరవతోనే మండల అభివృద్ధి సాధ్యమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ వంటి ప్రాథమిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది" అని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం" అని అన్నారు.మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల మోలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. నిధుల మంజూరుతో మండలంలో అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను కోరారు..

## దళిత భాంధవుడు శ్రీధర్ బాబు

### డీసీసీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య

కాటారం, మే 3, ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలోని దళిత వాడల్లో మోలిక వసతుల కల్పనలో భాగంగా సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీ నిర్మాణాలపై 15 కోట్ల సిఆర్ఆర్ఎస్సి కాంపోనెంట్ నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు జయశంకర్ జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య తెలిపారు. ఆదివారం కాటారం మండల కేంద్రంలో పత్రికా ప్రకటన ద్వారా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మంత్రి శ్రీధర్ బాబు కోట్లాది రూపాలు వెచ్చిస్తున్నారనడానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. దళితుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకి ఎస్సీ ఉపకులాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. రాబోవు ఎన్నికల్లో దళితులంతా ప్రజాపాలనకు జై కొట్టాలని అన్నారు. స్థానిక నాయకత్వం,ఇంజనిరింగ్ అధికార యంత్రాంగం వర్షాకాలం వచ్చేలోగా త్వరితగతిన పనులు పూర్తి చేసెల చూడాలని కోరారు.

## మానవత్వాన్ని చాటిన నేతకాని సేవ ఫౌండేషన్ సేవలు

### సేవ స్ఫూర్తితో ముందుకు వెళ్తున్న ఫౌండేషన్

కాటారం, మే 3, ప్రభుతవార్త





కాటారం మండలకేంద్రంలో నేతకాని సేవ ఫౌండేషన్ మరోసారి తన సేవా స్ఫూర్తిని చాటుకుంది. గంటగూడెంకు చెందిన గాలి లక్ష్మి (48) గుండె సంబంధిత వ్యాధితో వరంగల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందడం కుటుంబానికి తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ నేపథ్యంలో ఆమె దశదిన కర్మ కార్యక్రమంలో నేతకాని సేవ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని కుటుంబానికి అండగా నిలిచారు. రైస్ బ్యాగ్‌తో పాటు నిత్యావసర సరుకులు మరియు ఆర్థిక సహాయం అందించి మానవతా విలువలను ప్రతిబింబించారు.అదేవిధంగా రేగులగూడెం పంచాయతీ పరిధిలోని గోపాలపూర్ గ్రామానికి చెందిన పాలరాపు సుమన శ్రీ దశదిన కర్మలో కూడా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. బాధలో ఉన్న కుటుంబాన్ని పరామర్శిస్తూ రైస్ బ్యాగ్, నిత్యావసర సరుకులు అందించి సహానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమాల్లో నేతకాని సేవ ఫౌండేషన్ ఫౌండర్ కుమ్మరి అశోక్, కోఫౌండర్ గంట దేవదాస్, సభ్యులు గాలి సడువలి, దుర్గం సాగర్ బాబునేత, బిరెల్లి మహేష్, దుర్గం సాగర్, కొండా తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్లపల్లి కి సి ఆర్ ఆర్ నుండి 30 లక్షలు మంజూరు

### మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేసిన సర్పంచ్ జంగిడి శ్రీనివాస్

మల్హార్ రావు, మే 3, ప్రభాతవార్త



మండలంలోని ఎడ్లపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం సి ఆర్ ఆర్ నిధుల నుండి 30 లక్షల రూపాయలు మంజూరు పట్ల గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఎడ్లపల్లి గ్రాఅభివృద్ధి కోసం నిధులు కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు లకు గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేటి నుండి రైతు వారం కార్యక్రమం

### జిల్లా వ్యవసాయ అధికారి జె. బాపూరావు

భూపాలపల్లి టౌన్ , మే 3, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలోని రైతు వేదికలలో 4వ తేదీ సోమవారం నుండి 9 వ తేదీ శనివారం వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారం నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి జే. బాపురావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు వారం కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు ఒక అంశంపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. 4వ తేదీ సోమవారం రోజున నేల ఆరోగ్య పరీక్షలు, ఎరువుల యాజమాన్యం మరియు ప్రకృతి వ్యవసాయం, 5 న ఉద్యాన పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ, ప్రత్యామ్నాయ పంటలు 6 న పంట రుణాలు, సహకార సంఘాలు, ఎఫ్ పి ఓ ల ద్వారా రైతులకు అందుతున్న సేవలు, మార్కెటింగ్ అవకాశాలు, 7 న వ్యవసాయ యంత్రాలు, సౌర విద్యుత్ కేంద్రాలు, వ్యవసాయ యాంత్రికరణ, 8 న పాడి పరిశ్రమ, పశు అభివృద్ధి , పశు సంరక్షణ, చేపల అధిక ఉత్పత్తికి చర్యలు 9 న సన్న రకం ధాన్యం సాగుపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయని డి ఏ ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## మిస్సింగ్ కేసు విషాదాంతం...!

### ఎలికేశ్వరం శివారులో యువకుడి మృతదేహం లభ్యం





మహదేవపూర్, మే 3, ప్రభాతవార్త

రెండు రోజులుగా కనిపించకుండా పోయిన మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామానికి చెందిన యువకుడు శనిగరం శ్రీకాంత్ (22) శవమై కనిపించడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బొమ్మాపూర్ గ్రామానికి చెందిన శనిగరం సాంబం కుమారుడైన శ్రీకాంత్, ఈ నెల 1వ తేదీ (శుక్రవారం) సాయంత్రం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. యువకుడి కోసం గాలించిన కుటుంబ సభ్యులు, ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసిన మహదేవపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, ఆదివారం ఉదయం ఎలికేశ్వరం గ్రామ శివారులో ఒక గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, మృతదేహాన్ని పరిశీలించగా అది కనిపించకుండా పోయిన శ్రీకాంత్‌దేనని గుర్తించారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. శ్రీకాంత్ మృతికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లో దర్యాప్తును ముమ్మరం చేశారు. చేతికి అందిన కొడుకు విగతజీవిగా పడి ఉండటంతో బొమ్మాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## వల్లెంకుంట అభివృద్ధికి రూ. 10 లక్షల నిధుల మంజూరు...!

### మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శీను బాబుకు కృతజ్ఞతలు

### తెలిపిన ఉపసర్పంచ్ కటకం స్వప్న నరేష్

మలహార్ రావు, మే 3, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం వల్లెంకుంట గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో మరో అడుగు ముందుకు వేసింది. గ్రామ అభివృద్ధి పనుల నిమిత్తం సీఆర్ఆర్ (ఎస్సీ కంపొనెంట్ ) కింద రూ. 10 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో గ్రామంలోని ఎస్సీ కాలనీల్లో మోలిక సదుపాయాల కల్పన, సిమెంట్ రోడ్లు లేదా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడనుందన్నారు. గ్రామ అవసరాలను గుర్తించి, అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయడంలో చొరవ చూపిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, అలాగే అభివృద్ధి పనులను పర్యవేక్షి స్తూ నిధుల విడుదలకు సహకరించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబుకి వల్లెంకుంట గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఉపసర్పంచ్ కటకం స్వప్న నరేష్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధియే ధ్యేయంగా మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ 10 లక్షల నిధులతో గ్రామంలోని పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తాంమని, నిధుల కేటాయింపు పట్ల గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు అని పేర్కొన్నారు.

# అక్రమ త్రవ్వకాలతో వర్ధూరు చెరువు లూటి



**అక్రమంగా తరలుతున్న నల్ల బంగారం**
**పర్మిషన్ గోరంత తవ్వేది చెరువంత**
**ఇటుకబట్టీల కోసం మట్టి తరలింపు**

**మోటకొండూర్, మే 3, ప్రభాతవార్త:**

అక్రమ త్రవ్వకాలతో వర్ధూర్ చేరువును కోందరు కాంట్రాక్టర్ లు అధికారులు, నాయకుల అండ దండలతో లూటి చేస్తున్నారు. అనుమతుల పేరుతో వర్ధూరు చెరువు మట్టి అక్ర మంగా తరలిస్తున్నా సంబంధిత ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పై మామూల్లు ఏ మాత్రం ముట్టాయోనని ప్రజలు అనుకుంటున్నారు. దీంతో మట్టి రవాణా మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగు తోంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని వర్ధూరు గ్రామపంచాయతీ పరిధిలోని గంగబాయి సమీపంలో ఉన్న చెరువులో మట్టి మిషన్ కాకతీయ పేర మట్టిని తరలించేం దుకు అనుమతులు జారీ చేసింది. అయితే నీటిపారుదల శాఖ జారీ చేసిన అను మతిపత్రాలలోని నిబంధనలకు పాతరేసి అనుమతులు కొంత అయితే త్రవ్వేది చెరువంత కాంట్రా క్టర్లు, వ్యాపారులు మట్టిని రాత్రి, పగలు తేడా లేకుండా చెరువులో నుంచి హిటాచి, టిప్పర్ల ద్వారా ఓవర్ లోడ్లు వేసి మట్టి ఇటుక బట్టీల కోసం ఇతర ప్రాంతాలకు తరలిస్తూ కోట్ల రూపాయలు దండు కుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. స్థానికులకు, గ్రామస్తులకు, రైతులు అవసరాల మేరకు మట్టిని వినియోగించాల్సి ఉన్నా అది పక్కదారి పడుతున్నా నీటి పారుదల శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరి స్తుండటంతో భారీగానే ముడుపులు తీసుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి. స్థానిక రైతులు, గ్రామస్తుల నుండి ఎన్ని ఫిర్యాదులు చేసిన అధికారులు చర్యలు తీసుకునేందుకు కూడా వెనకాడుతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా టిప్పర్లు వెళ్తూనే ఉన్నాయి రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికులకు దుమ్ము, దూళి రాత్రివేళలలో టిప్పర్ల సౌండ్ కు నిద్ర లేకుండా పోతుందని మరో పక్క రోడ్లన్నీ ధ్వంసం అవు తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తు న్నారు.. నీటిపారుదల శాఖ జారీ చేసిన అనుమతి పత్రాలలో మట్టి తరలింపునకు పలు నిబంధనలను విధించారు. అయితే సదరు నిబంధన లో చెరువులో మట్టి మూడు ఫీట్ల వరకు తీసేది ఉండగా పది, పన్నెండు ఫీట్ల లోతు వరకు మట్టి తీస్తున్నారు. ఆరు టిప్పర్లకు, ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకే మట్టి తరలింపు జరగాలని నిబంధన విధించినా రాత్రి సమయంలో కూడా మట్టిని తరలించడం, ఆరు టిప్పర్లకే పర్మిషన్ ఉండగా వందల టిప్పర్లతో మట్టిని తరలిస్తున్నారాని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజునీటిపారుదల శాఖ ఇంజనీర్ వచ్చాకే మట్టి తరలింపును ప్రారంభించాలని, ఇంజనీర్ మట్టి తరలిస్తున్నం తసేపు పర్య వేక్షిస్తూ ఉండాలి కానీ వీటన్నింటిని అధికారులు వ్యాపారులు, కాంట్రాక్టర్లు పాటించడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లు పై తగిన చర్యలు తీసుకోని అక్రమంగా రవాణా అవుతున్న చెరువు మట్టిని తరలించ కుండా రైతులకు ఉపయోగపడెందుకు ఉపయోగించాలని ప్రజలు కోరుతున్నారు. సబ్ రిజిస్టర్ తహసీల్దార్ రాజేంద్రప్రసాద్ వివరణ: ఇరిగేషన్ వాళ్ళు మట్టి తీయడానికి 3 ఫీట్ల వరకు అనుమతి ఇచ్చారు. తెలిపారు గ్రామ ప్రజలకు, ప్రయాణికులకు ఎలాంటి ఆటంకం కలిగిస్తే, అక్రమంగా అనుమతుల కంటే విరుద్ధంగా పాల్పడితే వారి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తో కూడా మాట్లాడినట్టు తెలిపారు.

## 15 సంవత్సరాల శ్రమ ఫల్నితం- ఇంజ మహేష్ కు శ్రమశక్తి అవార్డు..

**.... రాజాపేట, మే 3 ప్రభాతవార్త**

ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేని, శ్రమ ధైర్యం మాత్రమే నమ్ముకున్న అతిపెద్ద దళిత కుటుంబంలో జన్మించిన పెద్ద మనసు గల ఇంజ మహేష్ చిన్నప్పటినుండి కష్టపడి పనిచేసే వ్యక్తిత్వంతో పాటు ఇతరుల కోసం ఆలోచించి సాయం చేసే మంచి మనస్కుడు. ఏ సందర్భంలోనైనా అట్టి పరోపకార సేవను వదిలిపెట్టక పోవడం తో నేడు శ్రమశక్తి అవార్డుకు అర్హత పొందాడు. ఉద్యోగ జీవిత విధానం పరిశీలిస్తే మొట్టమొదటిగా , 04 జనవరి 2011 న రాజాపేట మండలం పాముకుంట సబ్ స్టేషన్ లో, ఆపరేటర్ గా ఉద్యోగం చేరాడు . 2011 నుండి ఔట్సోర్సింగ్ విధులు నిర్వహిస్తూ, 2016లో ఐ ఎన్ టి యు సి327 యూనియన్ లో జాయిన్ అయ్యాడు . అనంతరం ఆలేరు సబ్ డివిజన్ లీడర్ గా ఎన్నుకున్నారు. 2017 న ఔట్సోర్సింగ్ ఉద్యోగం కాస్త ఆర్టిజన్ గా మార్చారు. 2020 సంవత్సరంలో తాను యూనియన్ కి, కార్మికులకు చేసిన సేవలను గుర్తించి , భువనగిరి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నారు. ఆ తర్వాత ఆర్టిజన్ల గురించి నిత్యం పోరాడుతున్నాడని గుర్తించి, 2025 వ సంవత్సరంలో యాదాద్రి భువనగిరి జిల్లా ట్రెజరర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల జరిగిన ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు, రాష్ట్ర కమిటీ మేరకు, మహేష్ కు భువనగిరి డివిజన్, తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్, జాయింట్ యాక్షన్ కమిటీ భువనగిరి డివిజన్ చైర్మన్గా ఎన్నుకున్నారు. ఆర్టిజన్ కార్మికుల వెంట ఉండి, శాంతియుతంగా, జరిగిన పది రోజుల సమ్మెకు పూర్తి బాధ్యత వహించి, సమ్మె సక్సెస్ చేసాడు .2016 నుండి 2026 వరకు అనునిత్యం కార్మికుల కోసమే కష్టపడుతున్నానని తెలిసి, యూనియన్ కంపెనీ నాయకులు, రాష్ట్ర నాయకులు 1 మే 2026న, కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని, ఇంజ మహేష్ ను శ్రమశక్తి అవార్డు గ్రహీతగా ఎన్నుకున్నారు. ఇలా ఇంజ మహేష్ వృత్తిలో పరిణతి చెందుతూ, నమ్ముకున్న సంఘాన్ని కార్మికుల కోసం నిత్యం ఆలోచిస్తూ పోరాటాలు ఉద్యమాలు నడుపుచు ఉద్యోగరీత్యా సంఘపక్షాన ఉన్నత పదవులు అధిరోహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చే శ్రమశక్తి అవార్డును అందుకోవడం పట్ల ప్రతి ఒక్కరు ఆయనను అభినందించారు. ఇంతటితోనే ఆగకుండా ఉద్యోగ, నాయకత్వ రీత్యా మరిన్ని శిఖరాలు మహేష్ తప్పకుండా అధిరోహిస్తారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రైతులకు భరోసా కల్పించే ప్రతీ పథకం అమలు చేయాలి

**అశ్వారావుపేట అర్బన్, మే 3, ప్రభాతవార్త:**

రైతులకు భరోసా కల్పించే ప్రతి పథకాన్ని కచ్చితంగా అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు ప్రభుత్వాన్ని అకాల వర్షాలు, యూరియా కొరత, కోతుల బెడద వంటి ఇబ్బందులను అధిగమించి రైతు పంటను మార్కెట్‌కు తీసుకువస్తే కొనుగోలు చేసే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా, రైతు భీమా, పంట రుణాల మాఫీ వంటి హామీలను ప్రభుత్వంఅమలు చేయాలన్నారు.

## కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహ త్య

**కొత్తగూడ మే 03 ప్రభాత వార్త :**



మండలంలో గుంజేడు గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. పెండ్యాల సాత్విక (21) అనే వివాహిత పురుగుమందు తాగి హనుమకొండ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందు ఆదివారం మృతి చెందిందని, కుటుంబ కలహాల కారణంగా మనస్తాపానికి గురైన సాత్విక రెండు రోజుల క్రితం పురుగుమందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందిందని, సాత్వికకు వివాహం జరిగి కేవలం సంవత్సరం మాత్రమే అవుతోంది. ఇంతలోనే నూరేళ్ల జీవితాన్ని అర్ధాంతరంగా ముగించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## దుకాణాలను టెండర్ వేస్తే 500 కుటుంబాలు రోడ్డున పడతాయి

**యాదగిరిగుట్ట మే 3 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లోని కొండపైన గల వర్తక సంఘంలోని దుకాణాలకు టెండర్ వేస్తే వాటిపైన ఆధారపడిన సుమారు 500 కుటుంబాలు రోడ్డున పడతాయని దేవస్థాన వర్తక సంఘం అధ్యక్షుడు మాధవులు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ మధ్యకాలంలో కొండపైన గల దేవస్థానం వర్తక సంఘం దుకాణాలపై సోషల్ మీడియాలో టెండర్ వేయాలని వార్తలు రావడంతో వర్తక సంఘం విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ



సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో 114 దుకాణాలు ఉండేవని వాటిని కుదించి పది దుకాణాలలో మాత్రమే వ్యాపారం చేస్తున్నామని ఈ 10 దుకాణాలపై సుమారు 500 కుటుంబాలు జీవనా ధారంతో బతుకుతు న్నాయని ఆయన అన్నారు. సోషల్ మీడియాలో వార్తలు అవగాహన లోపంతో పెడుతున్నారని వాటిని మానవతా దృక్పథంతో మానవతా విలువలతో చూడాలని ఆయన అన్నారు. ఈ పది దుకాణాలు టెండర్ వేస్తే స్థానికులకు కాకుండా స్థానికేతరులకు దుకాణాలు వెళితే ఎవరికి ఆధారం ఉండకుండా పోతుందని ఆయన అన్నారు. అలాగే దేవస్థానం ఒకవేళ టెండర్ వేస్తే 114 దుకాణాలకు టెండర్ వేస్తుందా లేక పది దుకాణాలపై టెండర్ వేస్తుందా అనే సంశయాన్ని ఆయన వ్యక్తపరిచారు.

## పిడుగు పాటుతో మూడు కాడెడ్లు మృతి

**కేసముద్రం, మే 3 ప్రభాతవా ర్త**



అకాల వర్షం కారణంగా పిడుగులు పడి ఓ రైతుకు చెందిన మూడు కాడెడ్లు మృతి చెంది సుమారు రూ. 5 లక్షల వరకు నష్టం వాటిల్లిన సంఘటన ఆదివారం కేసముద్రం మండలం తాల్లపుసపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. రైతు బత్యం సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం తాల్లపుసపల్లి గ్రామంలో ఇంటి వద్ద స్థలం లేకపోవడంతో గ్రామ శివారు వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రక్కన ఉన్న తన వ్యవసాయ భూమిలోని చెట్టు వద్ద బర్రె తో పాటు 3 కాడెడ్లను కట్టి వేయగా వర్షంతో పిడుగులు చెట్టు పై పడగా చెట్టుకు కట్టిన 3 కాడెడ్ల మృతి చెందాయని ఆవేదన వ్యక్తం చేశాడు. మృతి చెందిన కాడెడ్ల సుమారుగా రూ. 5 లక్షల వరకు ఉంటుందని, జీవనదారం అయిన ఎడ్లు మృతి చెందడంతో వ్యవసాయం ఎలా చేసుకోవాలో తెలియడం లేదని, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఆదుకోవాలని సమ్మయ్య వేడుకున్నాడు.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**ఆలేరు మే 3 (ప్రభాతవార్త):**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భువనగిరి డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజడి కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 140వ మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ, కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను నాలుగు లేబర్ కోడ్‌ల ద్వారా కేంద్ర ప్రభుత్వం బలహీనపరిచే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కార్మికుల హక్కులను కాపాడేందుకు ఈ కోడ్‌లను రద్దు చేయాలని, లేకపోతే దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియుసి జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, అరుణోదయ కళాకారులు శిఖిలం కుమారస్వామి, ఎలగందుల సిద్దులు, ఇక్కిరి శ్రీనివాస్, ఆర్. ఉదయ్, సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా డివిజన్, గ్రామ నాయకులు ఆర్. సీత, చిర బోయిన కొమురయ్య, మారుజోడు సిద్దేశ్వర్, తమ్మడి అంజయ్య, డొంకెన శ్రీహరి, తమ్మడి రమేష్, గోవింద్ పరమేష్, కొమ్మిడీ శ్రీకాంత్ రెడ్డి, కుర్రి మార్కండేయ, దార యాదగిరి, కడకంచి సత్యనారాయణ, కడకంచి రమేష్, కొమ్మిడి గాల్ రెడ్డి, మేకల వెంకటేష్, కడకంచి బీరయ్య, బైరి చంద్రయ్య, కొమ్మిడి నర్సింహారెడ్డి, కడకంచి మధు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క

## మంత్రి సీతక్కకు ఆహ్వానం పలికిన పీర్ల కృష్ణబాబు. స్వరూప రాణి





**వెంకటాపురం ప్రభాత వార్త, మే 3:** ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో ఘనంగా జరిగిన వివాహ వేడుకలో రాష్ట్ర మంత్రి సీతక్క పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులకు పట్టు వస్త్రాలు బహుకరించి, వారి దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.వెంకటాపురం గ్రామానికి చెందిన పీర్ల కృష్ణ బాబు స్వరూప రాణి చేతుల మీదుగా మోనిక వెంకటేశ్వర్లు దంపతుల వివాహం ఆదివారం ఉదయం 7.19 గంటలకు శుభముహూర్తంలో సంప్రదాయ బద్ధంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో వేద మంత్రోచ్చారణల మధ్య వివాహ కార్యక్రమం బంధుమిత్రుల మధ్య మంత్రి సీతక్క రాకతో శోభాయమానంగా జరిగింది.మంత్రి సీతక్క వేదికపైకి చేరుకొని వధూవరులకు ఆశీస్సులు అందజేసి, కుటుంబ సభ్యులతో స్నేహపూర్వకంగా ముచ్చటించారు. సమాజంలో కుటుంబ విలువలు, పరస్పర గౌరవం, సాంప్రదాయాలు నిలకడగా కొనసాగాలని, సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేయాలని సూచించారు. మంత్రి స్థానిక





ప్రజలతో మమేకమైన ఘటన వివాహ వేడుకకు మరింత ఉత్సాహం నెలకొంది. బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని మరింత వేడు కచేశారు. వధూవరుల కుటుంబ సభ్యులు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, భద్రాద్రి జిల్లా, ములుగు జిల్లా అనేకమంది పీర్ల కృష్ణబాబు శ్రేయోభిలాషులు,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల జాతరలో రైతులకు వ్యక్తిగత లబ్ది

## డి ఆర్ డి ఓ చంద్రశేఖర్



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రజా ప్రణాళికలో భాగంగా ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమం ఈనెల ఒకటో తారీకు నుంచి ప్రారంభించామని డి ఆర్ డి ఓ కె చంద్రశేఖర్ తెలిపారు. ఇట్టి పనుల జాతరలలో రైతులకు వ్యక్తిగత లబ్ధి చేకూరే విధంగా పశువుల షెడ్లు, మేకల షెడ్లు, కోళ్ల షెడ్లు, మరియు పండ్ల తోటల పెంపకం, మునగ తోటల పెంపకం, ఆయిల్ ఫామ్ తోట,ల పెంపకం కొరకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు వెంకటాపూర్ మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మండలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు ఏప్రిల్ 15వ తారీకు వరకు పనిచేసిన వేతనాలు వారి వారి బ్యాంక్ ఖాతాలలో నిన్ననే జమ చేసినట్లు డిఆర్డిఓ పేర్కొన్నారు. గత మూడు నెలల పెండింగ్ జీతాలు కూడా సిబ్బందికి చెల్లించడం జరిగిందని కావున మండల ప్రజలందరూ ఉపాధి హామీలు పని కొరకు దరఖాస్తు చేసి అధిక మొత్తంలో ఉపాధి నిధులను వాడుకోవాలని, అన్ని గ్రామాలలో చెరువుల పూడిక తీత ద్వారా తీసిన మట్టిని రైతుల పొలాల్లో పోసుకోవాలని పిలుపునిచ్చారు.. ప్రతి హాబిటేషన్ కు ఒకరిని, 40 మంది కూలీలకు ఒక వర్కింగ్ మేట్ లను కూడా నియమించామని, యన్ఎంఎంఎస్ హాజరులో ఎటువంటి ఆలస్యం జరగకుండా కూలీలకు ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని పని స్థలంలో నీడ, నీరు మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని ఎంతమంది కూలీలు వచ్చినా అందరికీ పని కల్పించే విధంగా జిల్లా కలెక్టర్ చేత పనులు మంజూరు చేసుకొని సిద్ధంగా ఉన్నామని డిఆర్డిఓ ప్రకటించారు.

# రైస్ మిల్లర్లు వెంటనే ధాన్యం కటింగ్ నిలుపు చేయాలి

## సూడి కృష్ణారెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** గోవిందరావుపేట మండలంలోని పసర ఐకెపి కేంద్రాలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సూడి కృష్ణారెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ,రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే ఐకెపి కేంద్రాల కాడ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు క్వింటాల్కు మూడు కిలోల నుండి 5 కిలోల వరకు కట్ చేస్తున్నారని ఎకరాకు నాలుగైదు వేల రూపాయల నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. రబీలో పండినపంట బాయిల్డ్ రైస్ అవుతుందని పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వము రాష్ట్రము నుండి 30 లక్షల టన్నుల బాయిల్డ్ రైస్ సేకరించాలనివిజ్ఞప్తి చేసిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి వ్యతిరేకంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పండించే దాన్యం మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సాకుతో రైస్ మిల్లర్లు కట్ చేయడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. భవిష్యత్తులో ధాన్యం కటింగ్ ఆపకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ములుగు జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ, తుమ్మల వెంకట్ రెడ్డి, పొదిల్లా చిట్టిబాబు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, తీగల ఆదిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, ఖ్యాతం సూర్య నారాయణ, అంబాల మురళి,గొర్ల శీను, మద్ది నారాయణరెడ్డి,ఈరెల్లి శానరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ ఏకగ్రీవ ఎన్నిక.

**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త :.**

వెంకటాపురం మండల కేంద్రంలోని శివాలయం పక్కనే ఉన్న మామిడి తోటలో వెంకటాపురం మండల టాక్టర్ డ్రైవర్స్ అసోసియేషన్ యూనియన్ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించబడ్డాయి. మండల కేంద్రంలోని మామిడి తోటలో ట్రాక్టర్ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులుగా గగ్గురి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గా గూటం సతీష్, కోశాధికారిగా చల్లూరి శ్యామ్ కుమారులను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ట్రాక్టర్ డ్రైవర్ అసోసియేషన్ సంబంధించిన ట్రాక్టర్ డ్రైవర్లు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మండలంలో ఘనంగా బి. ఆర్. ఎస్. పార్టీ జిల్లా అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త



మండలంలోని పి ఎస్ ఆర్ గార్డెన్ లో కాకులమారి కాకుల మర్రి లక్ష్మణ బాబు(56) జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న, మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై కేక్ కట్ చేసి లక్ష్మణరావుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, లక్ష్మణరావు పార్టీకి, ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడారు. ఆయన నాయకత్వంలో మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పిన్నింటి మధుసూదన్ రెడ్డి , నామ పూర్ణచందర్ , ఉపసర్పంచ్ బూరెటి మధు, సర్పంచ్ గాంధీ నాయక్ , అజ్మీర సురేష్ నాయక్, బిక్కు నాయక్ , స్వామి నాయక్, హర్సింగ్ నాయక్, వెలిశాల స్వరూప, కాంపాటి కృష్ణ , మడికొండ రమేష్ , ప్రవీణ్ కుమార్ , ధనుంజయ , చల్ల పాండు , గూడూరు శ్రీనివాస్ రావు , మోహన్ రాథోడ్ ,బాధవత్ రాజ్ కుమార్ ,ఆర్ శ్రీనివాస్ , కృష్ణా రెడ్డి, కుమ్మరి వెంకన్న, కందాల ఇంద్రా రెడ్డి,గుమ్మడి ప్రసాద్, గుండారపు రాజు,మల్లేష్ గౌడ్,ఉట్ల మోహన్ , ఆర్ హనుమ నాయక్ ,చుంచు యాకుబ్, ఎండి ఫక్రుద్దీన్, ధరావత్ పున్నం చందర్, అజ్మీర్ బాలు , అజ్మీర నరసింహా, జన్ను సుధాకర్,బిక్షపతి, బి రమేష్, తదితరులు పాల్గొన్నారు..

# దైత అమ్మవారికి అభిషేకం

## కమలాపురం గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదానం.



**మంగపేట మే3, ప్రభాతవార్త.** మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మి నర్సింహా స్వామి గుట్టపై గత నెల 27నుండి మే 6వ తేది వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఆలయ ఆవరణలో దైత అమ్మవారికి అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా బ్రహ్మోత్స వాల్లో భాగంగా గుట్టపై భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమం చేస్తున్నారు. ఆదివారం కమలాపురం గ్రామస్తులు సుమారు 3వేల మంది భక్తులకు అన్న సంతర్పణ చేసారు. పూజా కార్యక్రమం లో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు, శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల నిర్వాహక పూజారులు అమరవాది మురళీ కృష్ణమాచార్యులు, వారి బృందం, శ్రీహేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర శర్మ, అర్చకులు కారంపూడి పవన కుమారాచార్యులు, యేడునూతల ఈశ్వర చంద్ శర్మ, ముక్కామల వేంకట నారాయణ శర్మ అనిపెద్ది రాజీవాచార్యులు తదితరుల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం దైత అమ్మవారికి వారికి పంచామృతాలతో అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం చతుస్థానార్చన, శ్రీ లక్ష్మీ నరసింహ సహస్రనామ పారాయనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సదస్యం (వేద ఆశీర్వచనం) నిర్వహిస్తున్న వేదపండితులు మరియు భద్రాచలం సీతారామాచంద్రస్వామి దేవస్థాన అర్చకులు మూరళీకృష్ణమాచార్యుల బృందం

# సీజన్‌కు ముందే దందా

## జిల్లాలో జోరుగా నకిలి విత్తనదందా
## నమ్మిస్తూ మోసగిస్తున్న వ్యాపారులు
## విచ్చలవిడిగా నకిలీ పత్తి విత్తనాల విక్రయం
## త్రిబుల్ బిటి, గైజిల్ గింజల పేరుతో జోరుగా అమ్మకాలు
## రైతుల అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** జిల్లాలో పత్తి సాగు సీజన్ ప్రారంభానికి ముందే నకిలీ విత్తనాల దందా ఆందోళనకర స్థాయికి చేరింది. రైతుల అమాయకత్వాన్ని, అధిక దిగుబడుల ఆశలను ఆసరాగా చేసుకుని కొంతమంది వ్యాపారులు పెద్ద ఎత్తున మోసాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. త్రిబుల్ బిటి, హైబ్రిడ్ గింజలు, గైజిల్ వంటి ఆకర్షణీయ పేర్లతో నాసిరకం, నకిలీ పత్తి విత్త నాలను మార్కెట్‌లోకి విడుదల చేస్తూ రైతులను మభ్య పెడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని అడ్డగూడూరు మండల కేంద్రాన్ని ఈ అక్రమ కార్యకలాపాలకు అడ్డగా మార్చుకున్నట్లు సమాచారం. ఇక్కడ గోదాములు ఏర్పాటు చేసి, బయట రాష్ట్రాల నుంచి తక్కువ నాణ్యత గల గింజలను తెప్పించి, వాటిని బ్రాండెడ్ కంపెనీల ప్యాకెట్ల మాదిరిగా నకిలీ కవర్లలో ప్యాక్ చేసి విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ప్యాకెట్‌పై ఉన్న లేబుళ్లు, లోగోలు కూడా అసలైన వాటికి దగ్గరగా ఉండటంతో రైతులు సులభంగా మోసపోతున్నారు. ఇటీవల గుండాల, మోత్కూరు ,మోట కొండూరు ,తిరుమలగిరి తదితర మండలాల పరిధిలో ఈ విత్తనాల విక్రయం గుట్టు చప్పుడు కాకుండా కొనసాగుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

### దందాలో మధ్యవర్తుల పాత్ర కీలకం..

ఈ దందాలో మధ్యవర్తుల పాత్ర కీలకంగా మారింది. గ్రామాలకు నేరుగా వెళ్లి రైతులతో సంప్రదింపులు జరిపి, ఇది కొత్త రకం విత్తనం, ఎకరాకు అధిక దిగుబడి వస్తుందని, రోగనిరోధక శక్తి ఎక్కువ అంటూ నమ్మిస్తున్నారు. మార్కెట్ ధర కంటే తక్కువకు అందిస్తున్నామని చెప్పడం, ముందస్తు బుకింగ్‌లకు డిస్కౌంట్‌లు ఇస్తామని చెప్పడం ద్వారా రైతులను ఆకర్షిస్తున్నారు. కొంతమంది రైతులకు నమూనా గింజలు చూపించి నమ్మకం కల్పిస్తున్నట్లు సమాచారం. గత సంవత్సరాల్లో కూడా ఇలాంటి నకిలీ విత్తనాల వల్ల పంటలు పూర్తిగా విఫలమై రైతులు తీవ్రంగా నష్టపోయిన ఉదంతాలు జిల్లాలో నమోదయ్యాయి. మొలక శాతం తక్కువగా ఉండటం, మొక్కల పెరుగుదల అసమానంగా ఉండటం, పుష్పించే దశలోనే ఎండిపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. దీనివల్ల పెట్టుబడి మొత్తం వృథా కావడంతో పాటు రైతులు అప్పులపాలవుతున్నారు.

### అప్రమత్తమైన వ్యవసాయ శాఖ..

వ్యవసాయ శాఖకు ఇటీవల ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనుమానాస్పద గోదాములు, అనధికార విక్రయ కేంద్రాలపై తనిఖీలు నిర్వహించేందుకు బృందాలను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. త్వరలోనే సంయుక్త దాడులు నిర్వహించి, ఈ దందాలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. కొనుగోలు సమయంలో బిల్లు తీసుకోవడం, ప్యాకెట్‌పై ఉన్న కంపెనీ పేరు, బ్యాచ్ నంబర్, గడువు తేదీ, హోలోగ్రామ్ వంటి వివరాలు పరిశీలించడం అవసరమని తెలిపారు. తక్కువ ధరల ఆశతో తెలియని వ్యక్తుల నుంచి విత్తనాలు కొనుగోలు చేయవద్దని హెచ్చరించారు. ఏవైనా అనుమానాలు ఉంటే వెంటనే వ్యవసాయ అధికారులకు లేదా సమీప వ్యవసాయ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. నకిలీ విత్తనాల దందా అరికట్టకపోతే రాబోయే పత్తి సీజన్‌లో జిల్లాలో భారీ నష్టం సంభవించే అవకాశం ఉంది. రైతుల అవగాహన పెంపు, కట్టుదిట్టమైన తనిఖీలు, దందాలో ఉన్న వారిపై కఠిన శిక్షలు మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం చూపగలవని రైతు సంఘాల ప్రతినిధులు సూచిస్తున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద చలివేంద్రం ఏర్పాటు

బీబీనగర్, మే 3 ప్రభాతవార్త:




మండలంలోని పడమటి సోమారం గ్రామంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఆల్వ అజయ్ రెడ్డి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మంచినీరు అందించాలని బాధ్యత జిట్టన్న స్ఫూర్తితో నిరంతరం సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దం అంజయ్య, ఉపసర్పంచ్ తంతరపల్లి ప్రదీప్ గౌడ్, వార్డు సభ్యులు ఆల్వా లింగారెడ్డి, ఆల్వా పుష్పమ్మ, దేశం శ్రీనివాస్ గౌడ్, దాసరి నాగలక్ష్మి కృష్ణ, నూనె అమృత రాములు, ఆముదాల సదానందం, ఎండి రేష్మ ఉస్మాన్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కందాడి రవీందర్ రెడ్డి, భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆల్వా మోహన్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు ఆల్వా బుచ్చిరెడ్డి, గ్రామ రైతులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

భూదాన్ పోచంపల్లి,మే03, ప్రభాత వార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ వ్యక్తం చేయడం జరిగింది, ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో టిఆర్ఎస్ నాయకులు మిల్లర్లు సిండికేట్ గా మారి తేమ పేరుతో రైతులను మోసం చేయడం జరిగింది, రైతుల పండించిన ధాన్యాన్ని క్వింటాల్కు రెండు నుంచి మూడు కిలోల కాంటవేసి రైతులను మోసం చేసింది మళ్లీ అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా మళ్లీ రైతులను మోసం చేయాలని దీని వెంటనే స్థానిక ఎమ్మెల్యే గమనించి రైతులకు న్యాయం చేసి తగిన మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ వ్యక్తం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షులు సుర్కంటి రంగారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీరామ్ మంజుల లింగస్వామి యాదవ్, బిజెపి టౌన్ అధ్యక్షులు డబ్బికార్ సాహిష్, సీత మానస మణికంత, చెరుకు రాము గౌడ్, బడుగు శ్రీకాంత్, రామిడి యాదిరెడ్డి, మద్ది మధుసూదన్ రెడ్డి, పల్లెకాటి బసవయ్య, చిక్క కృష్ణ చంద్రవాస్, గంజి బసవలింగం, కేసారం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోని పిల్లల్ని చేర్పించాలి

బీబీనగర్, మే. 3 ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లల్ని చేర్పించాలని సర్పంచ్ బింగి అలివేలుమంగా శ్రీనివాస్ తల్లిదండ్రులను కోరారు. మండలంలోని గూడూరు గ్రామంలో ఆదివారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తూ, మెరుగైన బోధన విధానం ఉన్నదని, ప్రైవేటు పాఠశాలలో చేర్పించి ఆర్థిక ఇబ్బందులు గురికాకుండా పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జాన సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ బోయపల్లి నరసింహారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై ఎమ్మెల్యే బహిరంగ చర్చకు సిద్ధమా

### కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి

**భువనగిరి రూరల్ మే 3 ప్రభాతవార్త** నెలరోజులగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పోసి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పట్టించుకోకుండా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ మీద స్థానిక ఎమ్మెల్యే కుంభం అనీల్ రెడ్డి అనుచిత వాక్యాలు చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆదివారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో భువనగిరి మండలం అనంతరం గ్రామంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి యాదాద్రి భువనగిరి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి, భువనగిరి మండల శాఖ అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి లు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని రెండు నెలలు గడుస్తున్నా ఐకెపి సెంటర్లలో కొనుగోలు ప్రారంభించని మీరు మా రాష్ట్ర అధ్యక్షులపై చేసిన వ్యాఖ్యల పట్ల తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న హనుమపురం గ్రామంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సందర్శించి రైతుల తరుపున మాట్లాడితే తప్పేంటి అని ప్రశ్నించారు. అవగాహన రాయిత్యంపై హనుమపురం చౌరస్తాలో చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రైతులకు ఇచ్చిన హామీలపై బహిరంగ చేర్చకు ఎప్పుడు వస్తారో తెలపాలని కోరారు.



లేదంటే బహిరంగ క్షమాపణ కోరాలని సూచించారు. మరోసారి బిజెపి నాయకులపై అన్చిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గంలో ఎక్కడికక్కడ గ్రామ గ్రామాన అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లు నాగు వినోద్ కుమార్, మాటూరు అనిల్ గౌడ్, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బబ్బురి సురేష్ గౌడ్, అనంతరం గ్రామ ఉపసర్పంచ్ వడ్డెబోయిన వెంకటేశం, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు మణికంత గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పడమటి మాణిక్యం రెడ్డి, బబ్బురి శంకర్ గౌడ్, మచ్చ శంకర్, భువనగిరి సిద్దు గౌడ్, గడ్డమీది భాస్కర్, బాలా ఆంజనేయులు, రామకృష్ణ, క్రాంతి కుమార్, కడగంచి కొండల్, ఓరుగంటి సంతోష్, కొత్తపెల్లి బాలకిషన్, గుర్రం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతు వేదికలలో రైతు వారోత్సవాలు

**బీబీనగర్, మే 3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా నేడు రైతు వేదికలలో ఉదయం 8:30 లకు రైతు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం, నాణ్యమైన విత్తనాల వినియోగం, పంట రుణాలు, వ్యవసాయ యాంత్రికరణ, తదితర అంశాలపై రైతులకు శాస్త్రీయ పద్ధతిలో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

## ఈదురుగాలుల బీభత్సం..

**నకిరేకల్, ప్రభాతవార్త. మే 3,** నకిరేకల్ పట్టణంలోని చీమలగడ్డ ప్రాంతంలో ఈదురుగాలుల ప్రభావంతో పలువురు ఇళ్ల పైకప్పు రేకులు ఎగిరిపోయి నష్టం వాటిల్లింది. ఈనేపథ్యంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సంఘటనా స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. పరిస్థితులను అధికారులతో చర్చించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టి బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలన్నారు. ఇళ్లకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి తక్షణమే పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈదురుగాలుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ఎవ్వరూ ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.

## తండ్రి మృతి ఎవరికైనా తీరని లోటు

భువనగిరి రూరల్ మే 3 ప్రభాతవార్త

సీనియర్ జర్నలిస్టు పాక జహంగీర్ తండ్రి పాక కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న గొర్రెల మేకల సహకార యూనియన్ రాష్ట్ర మాజీ చైర్మన్ దూదిమెట్ల రాజేశ్వరి, బాలరాజు యాదవ్ దంపతులు ఆదివారం ఆయనను పరామర్శించి తండ్రి మృతి ఎవరికైనా తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాసాల మల్లేష్ యాదవ్, గౌస్ నగర్ మాజీ ఉపసర్పంచ్ సాయిరెడ్డి పోసిరెడ్డి, గ్రామ పెద్దలు పాశం రామ్ రెడ్డి, ఎలిమినేటి సత్తిరెడ్డి, నల్ల మాసు చంద్రమల్లయ్య, చుక్కల వెంకటేష్ యాదవ్, పాక మల్లేష్, పాక నర్సింహా, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయిలలో ప్రజావాణి నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే డివిజన్ స్థాయి ప్రజావాణి**
**ప్రజల నుండి అందిన ఫిర్యాదులు 30 రోజుల్లో పరిష్కారించాలి**

వరంగల్ సిటి మే3 ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే డివిజన్ స్థాయి ప్రజావాణి ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని జిల్లా కలెక్టర్



పేర్కొన్నారు.ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి సోమవారం జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజావాణి నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిన విషయమైనప్పటికీ రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఆర్డీవో కార్యాలయాలలో కూడా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని కలెక్టర్ అన్నారు.అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు జిల్లా స్థాయిలో,డివిజన్ స్థాయి అధికారులు డివిజన్ స్థాయిలో జరిగే ప్రజావాణికి తప్పనిసరిగా హాజరై, ప్రజల వినతులను స్వీకరించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజల ఫిర్యాదులను ప్రజావాణి పోర్టల్లో నమోదు చేసి, ప్రతి వినతికి ప్రత్యేక ధృవీకరణ నంబర్ కేటాయించ బడుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.అందిన ఫిర్యాదులను 30 రోజులలోపు పరిష్కరించి, తీసుకున్న చర్యల నివేదికలను పోర్టల్లో అప్‌లోడ్ చేయాలని సూచించారు.ప్రజలు తమ ఫిర్యాదుల స్థితిని ఆన్‌లైన్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు.జిల్లా కలెక్టరేట్,రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో డివిజన్ స్థాయిలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేయాలని, అధికారులు ప్రజల పట్ల నిబద్ధత తో వ్యవహరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# వర్ధన్నపేట అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శ్రీకారం

వర్ధన్నపేట/మే 03 ప్రభాత వార్త

మండల పరిధిలోని బండౌతాపురం గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు, వర్ధన్నపేట పట్టణంలో మైసమ్మ తల్లి పండుగ ఏర్పాట్ల కోసం విద్యుత్ పనులను ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. బండౌతాపురం గ్రామంలో బొడ్డాయి ప్రతిష్ట, శివాలయం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పెద్దమ్మ తల్లి (దుర్గామాత) విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు, మహిళలు, యువకులు సంప్రదాయబద్ధంగా పూలదండలతో ఆయనకు స్వాగతం పలికారు. వేదమంత్రాల సాక్షి గా జరిగిన ఈ క్రతువుతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుకోవడం



ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఆలయాల అభివృద్ధికి భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం, వర్ధన్నపేట పట్టణంలోని కోనారెడ్డి చెరువు కట్టపై నిర్వహించే మైసమ్మ తల్లి పండుగ కోసం శాశ్వత విద్యుత్ లైన్ ఏర్పాటు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. గత కొంతకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను గుర్తించిన ఆయన, తక్షణమే స్పందించి అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించారు. నేడు స్వయంగా కరెంట్ పోల్స్ ఏర్పాటు పనులకు కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడుతున్నామని, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. తమ విన్నపానికి తక్షణమే స్పందించినందుకు పట్టణ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి, కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, సునావత్ కమ్లి, తిరుపల్లి వాణి, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, నాయకులు ఈగ దామోదర్, అప్సర్, రాజిరెడ్డి, సత్యనారాయణ స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# వర్షానికి చెరువుగా మారిన రామ విలాస్ సందు

**- డ్రైనేజీ సమస్యతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు**

మరిపెడ .మే 3:(ప్రభాత వార్త);

మరిపెడ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న ఏడో వార్డులో ఆదివారం కురిసిన వర్షం కారణంగా రామ విలాస్ సందు పూర్తిగా చెరువును తలపించేలా మారింది. కొద్ది సేపు కురిసిన వర్షానికే రోడ్డు పూర్తిగా నీటమునిగిపోవడం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది.ఇప్పటికే ఈ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం వల్ల వర్షపు నీరు సక్రమంగా పారిపోకుండా రోడ్లపైనే నిలిచిపోతోంది. డ్రైనేజీ కాల్వలు మూసుకుపోవడం, మురుగు పేరుకుపోవడం, సరైన పారుదల లేకపోవడం వంటి సమస్యల కారణంగా నీరు వెళ్లే మార్గం లేక చెరువులా నిల్వ అవుతోంది.రామ విలాస్ సందు ప్రధానంగా వాణిజ్య కార్యకలాపాలు జరిగే ప్రదేశం. ఈ ఏడో వార్డులో అనేక చిన్న దుకాణాలు, హోటళ్ళు, వ్యాపార కేంద్రాలు ఉండటంతో పాటు తోపుడు బండ్లపై జీవనం సాగించే చిరు వ్యాపారులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. రోజంతా రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో నీరు నిల్వ ఉండటంతో వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. కస్టమర్లు కూడా



రావడానికి ఇబ్బంది పడుతుండటంతో వారి ఆదాయం దెబ్బతింటోంది.పాదచారులు మురికి నీటిలోనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొందరు జారిపడే ప్రమాదం కూడా ఉంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు రాకపోకలు సాగించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు కూడా నీటిలో గుంతలు కనిపించక ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా నిల్వ నీటిలో దోమలు పెరిగి అవకాశముండటంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. దుర్వాసన వ్యాపించడం వల్ల పరిసర ప్రాంత ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు.ఈ సమస్య కొత్తది కాదని, ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి పునరావృతమవుతుందని స్థానికులు చెబుతున్నారు. పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం చూపలేదని వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని డ్రైనేజీ వ్యవస్థను శుభ్రపరచి, విస్తరించి, వర్షపు నీరు సులభంగా పారేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అదేవిధంగా రోడ్లను మరమ్మతులు చేసి, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత ప్రణాళిక రూపొందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

వరంగల్ వార్త

## కరుణా భవన్ వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకుల పంపిణీ

ధర్మసాగర్, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త):



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామంలో ఉన్న కరుణ భవన్ వృద్ధాశ్రమంలో ఆదివారం నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. (ఏ జి ఎస్ ఎఫ్ ) ఫౌండర్ గంగారపు అజయ్ ఆదామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వృద్ధులకు నిత్యవసర వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా గంగారపు అజయ్ ఆదామ్ మాట్లాడుతూ,సమాజంలో వృద్ధుల సంక్షేమం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.వృద్ధాశ్రమంలోని వృద్ధులు ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్తీక్, గోపాల్, ప్రపుల్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తానంచర్లలో ఘనంగా వివాహ వేడుక

**- ప్రముఖుల ఆశీస్సులు**

మరిపెడ,మే 3;(ప్రభాత వార్త);



మరిపెడ మండలం తానంచర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దిగజర్ల ముఖేష్ సోదరుడు దిగజర్ల గణేష్ హరివందన వివాహ వేడుక ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ మాజీ సభ్యురాలు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత, డోర్నకల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు డి.ఎస్. రెడ్యా నాయక్, మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుడిపూడి నవీన్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అలాగే సీనియర్ కాంట్రాక్టర్ రామడుగు అచ్యుత రావు, మరిపెడ మండలం మాజీ జెడ్పిటిసి శారద రవీందర్ నాయక్, దిగజర్ల శ్రీనివాస్ (పేపర్), మరిపెడ కౌన్సిలర్లు మహిపాల్ రెడ్డి, బోడ భాస్కర్, నాయకులు రెడ్యా, గందసిరి కృష్ణ, రాంపల్లి రవి తదితరులు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆనందోత్సాహాలతో వేడుకను జరుపుకున్నారు.

## కారు,బైక్ ఢీ వ్యక్తి మృతి

బయ్యారం,ప్రభాతవార్త,మే 3.



మండలంలోని సంతులాల్ పోడు తండాకు చెందిన గుగులోత్ సందీప్ రోడ్డు ప్రమాదంలో ఆదివారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు సంతులాల్ పోడు తండ నుండి గంధంపల్లి వెళుతున్న క్రమంలో గంధంపల్లి బస్టాండ్ సెంటర్ సమీపంలో సందీప్ తన స్కూటీ మీద వెళ్తున్న క్రమంలో వెనుకనుండి మహబూబాబాద్ నుండి ఇల్లందు వెళుతున్న కారు,టూవీలర్ వాహనాన్ని బలంగా ఢీ కొట్టడంతో సందీప్ కు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృత్యువాత పడినట్లు తెలిపారు.దీనిపై ఎస్ఐ ప్రశాంత్ బాబు వివరణ కోరగా స్కూటీ పై వెళ్తున్న వ్యక్తిని వెనకనే వస్తున్న కారు బలంగా ఢీకొనడంతో మృతి చెందినట్లు తెలిపారు.మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు. దీనితో సంతులాల్ పోడు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.తమ కుమారుడు అకాలమరణంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

# అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతాం

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

మల్యాల/ ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని, తన నియోజకవర్గంలో కూడా రానున్న రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, ఆదివారం మల్యాల మండలం నూకపల్లిలో ఇందిరమ్మ లబ్ధిదారులైన పడి గల శిరీష వంశీ గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, నియోజకవర్గంలో రెండేళ్లలోనే అర్హులైన లబ్ధిదారులకు 3,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు, వాటి నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు, పేదలకు సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు, కెసిఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని, రానున్న రోజుల్లో నిరుపేద కుటుంబాల అందరికీ ఇందిరమ్మ ఇళ్లకు ప్రతిపాదనలు తయారు చేస్తామని ఆందోళన చెందాల్సిన పని లేదు అన్నారు, అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైట్లనో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు, కార్యక్రమంలో నీ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## నేడు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగా హన

మల్యాల / ప్రభాతవార్త

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 5 సోమవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఉద్యాన శాఖ అధికారి శ్యాంప్రసాద్ విస్తరణ అధికారి అనిల్ కుమార్ తెలిపారు, ఈ సందర్భంగా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న లాభదాయకమైన వివిధ పంటల సాగు, పంట మార్పిడితో సాగు విధానం, కోతుల బెడద లేకుండా అధిక లాభాలు ఇచ్చే ఆయిల్ ఫ్గా సాగు, కూరగాయల సాగు వంటి ఆధునిక పద్ధతులు తదితర ప్రత్యామ్నాయ పంటలపై ఉద్యాన అధికారులు, సైంటిస్టుల ఆధ్వర్యంలో సలహాలు సూచనలను అందజేయడం జరుగుతుందన్నారు, అంతేకాకుండా ఉద్యాన శాఖ ద్వారా ప్రభుత్వ అందజేస్తున్న ప్రోత్సా కాలపై రైతులకు వివరిస్తారని తెలిపారు, ఇట్టి రైతు అవగాహన సదస్సు ధర్మపురి రోడ్డు మార్గంలో గల బిఎల్ ఎన్ (బూసి లక్ష్మీ మ్నారాయణ) గార్డెన్స్ లో ఉదయం 9 గంటల నుండి 12 వరకు జరుగుతుందని, జగిత్యాల అర్బన్, రూరల్, రాయికల్,, బీర్పూర్, సారంగాపూర్, మేడిపల్లి ,మల్యాల, కొడిమ్యాల మండల రైతులు సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని కోరారు,

## గౌడ యువజన సంఘం నూతన కార్యవర్గం

చొప్పదండి,ప్రభాతవార్త:



గౌడ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని పట్టణంలోని ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం యువజన సంఘం అధ్యక్షుడు బొడిగే సాయి కృష్ణ గౌడ్ ఎన్నుకున్నాడు. గౌరవ అధ్యక్షుడిగా బొడిగె గంగరాజు, ముఖ్య సలహాదారులు బోడిగే శ్రీనివాస్, పూదరి మధు, బూరుగు నరేష్, ఉపాధ్యక్షులు బుర్ర హరీష్, బత్తిని ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి బోడిగే శ్రావణ్ కుమార్,ప్రచార కార్యదర్శి పూదరి అనిల్,సంయుక్త కార్యదర్శిలు పొన్నం శ్రీనివాస్, జాగిరి సాయి గణేష్, కార్యవర్గ సభ్యులు కట్ల ఉపేందర్, బొడిగె నిఖిల్ , బొడిగె సాయి చందు, బోడిగే వినయ్ లను ఎన్నుకున్నారు. అనంతరం గౌడ కౌన్సిలర్ పెరమండ్ల మానస గంగయ్య గౌడ్, ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ లకు సన్మానం చేశారు. పది ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన గౌడ విద్యార్థులు బొడిగె గగన శ్రీ, జాగిరి మణిచరణ్, చేపూరి స్నేహ, బుర్ర వర్షిత లకు శాలువ తో సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ మానస గంగయ్య గౌడ్ విద్యార్థులకు శాలువాతో సన్మానించి మెమొంటో అందించి అభినందించారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర మల్లేశం, డైరెక్టర్లు బోడిగే శ్రీనివాస్, బట్టు రాజు, పూదరి శ్రీనివాస్, నాయకులు బత్తిని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వీణాదరీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారం

చొప్పదండి,ప్రభాతవార్త:



పట్టణంలోని వీణాదరి విద్యాలయం విద్యార్థులకు ప్రతిభా పురస్కారం దక్కింది. ఈ మేరకు శ్రీనివాస్ రమణ ఫౌండేషన్ నిర్వహించిన పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఫౌండేషన్ నిర్వహించిన పరీక్షలో రాష్ట్రస్థాయిలో వీణాదరి విద్యార్థి ఐదవ వ స్థానం పొందారు. గుంటి సాధ్విని రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచాగా కే. సాయి శ్రీ, సమీక్ష, జే. మనికేశ్వరి అత్యుత్తమ ఫలితాలు సాధించారు. వీరిని ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## అనుమానాస్పద వ్యక్తులు వాహనాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలి

**మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్**

మల్యాల/ ప్రభాతవార్త



కరీంనగర్ లో పి ఎం జి జువెలరీ షో రూమ్ లో ఆదివారం దుండగులు తుపాకులతో బెదిరించి భారీ దోపిడీకిపాల్పడిన ఘటన నేపథ్యంలో ప్రజలు అనుమానిత వ్యక్తులు, వాహనాల పట్ల వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆదివారం మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ కోరారు, కరీంనగర్ లో జరిగిన భారీ దోపిడీ ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీలు విడుదల య్యాయనీ, ఫుటేజీలో కనిపించిన నలుపు రంగు పల్సర్ బైక్, తెలుపు రంగు అపాచీ బైక్ లపై సంచరిస్తున్న దుండగులను, వాహనాలు కనిపించినట్లయితే, వారిని గుర్తించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ పోలీసులకు లేదా 100 కు సమాచారం అందించాలని కోరారు, అంతేకాకుండా దోపిడి దొంగల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అంతే కాకుండా, గ్రామాలు, పట్టణాలలో కూడా అనుమానిత వ్యక్తులు, వాహనాలు సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం అందించే పోలీసులకు సహకరించాలని కోరారు,

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జగిత్యాల డిఎస్పి

మల్యాల /ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు లోని శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఆదివారం జగిత్యాల డిఎస్పీగా నియమితులైన పురుషోత్తం రెడ్డి దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను అందించి సత్కరించారు,

## వివాహానికి హాజరైన బయ్యారం సర్పంచ్ ల ఫోరం

బయ్యారం,ప్రభాతవార్త,మే 3.



బయ్యారం మండలం నారాయణ పురం గ్రామపంచాయతీ సర్పంచ్ సోలం బాలకృష్ణ అంజలి దంపతుల వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన బయ్యారం మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు చింత ప్రసాద్,ఉపాధ్యక్షులు సర్పంచ్ శివాజీ,జనరల్ సెక్రెటరీ సర్పంచ్ వజ్జ భద్రయ్య,జిల్లా మెంబర్ సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ,నామలపాడు సర్పంచ్ వర్స దీపా ప్రకాష్ దొర,ఇస్లాపురం సర్పంచ్ సర్పంచ్ ఎట్టి సరోజినీ, కాచినపల్లి సర్పంచ్ యాలం రేవతి,కోటగడ్డ సర్పంచ్ కాయం వరలక్షి మ్,బాల్య తండ సర్పంచ్ దేవుజి, వెంకటాపురం సర్పంచ్ బొర్రా కృష్ణ,సనప సోమేశ్,పొడుగు సుగుణ,గణేష్,వట్టం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా గుడి వంశీధర్‌రెడ్డి

లింగాలఘణపురం, మే 3 ప్రభాతవార్త :



జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా గుడి వంశీధర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈసందర్భంగా గుడి వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడిగా తనను నియమించినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మకూరి మహేష్‌కుమార్ గౌడ్, ముఖ్యంగా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి తోపాటు పార్టీ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయి వరకు పార్టీ అభివృద్ధి కొరకు, కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు నావంతు కృషి చేస్తానని, రానున్న రోజుల్లో పార్టీ నాకు అప్పగించిన ప్రతి బాధ్యతను నెరవేరుస్తానని, తన నియామకానికి సహకరించిన ప్రతీఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## పార్టీ బలోపేతానికి కృషిచేస్తా: నాగేందర్

లింగాలఘణపురం, మే 3 ప్రభాతవార్త :



జనగామ జిల్లా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా లింగాలఘణపురం మండలం నవాబుపేటకు చెందిన సీనియర్ నాయకుడు బొల్లంపల్లి నాగేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం అధిష్ఠానం ఉత్తర్వులు జారీచేయడంతో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తంచేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శిగా నియమితులైన బొల్లంపల్లి నాగేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి తోపాటు సహకరించిన మండలకాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పజెప్పిన బాధ్యతలు చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన ధీమావ్యక్తం చేశారు.

## ఈతకు వెళ్లి వరుస మరణాలు..! - బచ్చన్నపేటలో విషాద ఛాయలు

**- ఈత తెలిసినవారే ప్రాణాలు కోల్పోవడంపట్ల కలవరం**

బచ్చన్నపేట, మే 3 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలో ఈతకువెళ్లి వరుసగా ఇద్దరు యువకులు మృతిచెందిన సంఘటనలు స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపాయి. ఈతబాగా తెలిసిన వారే ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోవడంపట్ల ఈసందర్భంగా ప్రజలను కలవరపెడుతోంది. శనివారం బచ్చన్నపేట మండలానికి చెందిన ఎనుగుల ప్రశాంత్ ఈతకువెళ్లి మృతిచెందిన ఘటన మరువకముందే, ఆదివారం చీర కరుణాకర్ కూడా నీటిలోమునిగి ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. వరుసగా రెండురోజుల వ్యవధిలో జరిగిన ఈ ఘటనలు గ్రామాల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఐతే ఈత తెలిసిన వారే ఈ ప్రమాదాలకు గురవుతుండటంతో చెరువులు, బావులు, కుంటలవద్ద భద్రతాచర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరికబోర్డులు ఏర్పాటు చేయాలని, యువత నిర్లక్ష్యంగా నీటిలోకి దిగకుండా అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. కాగా, వరుసగా ఈతకు వెళ్లిన వారు మృత్యువుకు గురవుతుండడంపట్ల బచ్చన్నపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈసందర్భంగా మృతుల కుటుంబాల్లో రోదనలు మిన్నంటుతున్నాయి.

# ప్రజా సమస్యలపై యువత ఉద్యమించాలి

**నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి**

**ఏఐవైఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్**

**భూపాలపల్లి టౌన్, మే 03, ప్రభాతవార్త:**




ప్రజా సమస్యలపై యువత ఉద్యమించాలని ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్ పిలుపునిచ్చారు... ఆదివారం రావి నారాయణరెడ్డి భవన్‌లో ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు 1959 మే 3న స్థాపించబడిన ఏఐవై ఎఫ్, నాటి నుండి నేటి వరకు యువత పక్షాన నిలబడి పోరాడుతోందని గుర్తు చేశారు. నేడు దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తాండవిస్తోందని, చదువుకున్న యువతకు ఉపాధి చూపడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని మండిపడ్డారు. నోటిఫికేషన్ల పేరుతో కాలయాపన చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న పాలకులకు రాబోయే రోజుల్లో యువత తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. అందరికీ పని అందరికీ విద్య అనే లక్ష్యం నెరవేరే వరకు ఏఐవైఎఫ్ విశ్రమించదని ఆయన స్పష్టం చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు విచ్చలవిడిగా లభిస్తుండటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి లేక నిరాశలో ఉన్న యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ మాఫియా పంజా విసురుతోందని, దీనిని అరికట్టడంలో ప్రభుత్వం మరియు యంత్రాంగం విఫలమయ్యాయని విమర్శించారు. యువత మత్తు కోరల్లో చిక్కుకుని తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, సామాజిక చైతన్యంతో పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు....ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి పల్లి కృష్ణ,మాజీ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి క్యాతరాజు సతీష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మెర రమేష్ చారి, జిల్లా నాయకులు మురహరి శ్రీనివాస్, జుబేర్, సమీర్, అనిల్, అశోక్, అరుణ్, యాకుబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## వెంచరామి గ్రామపంచాయతీ కుర్మపల్లిలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**చిట్యాల, మే 3 ప్రభాతవార్త :**



మండలంలోని వెంచరామి గ్రామపంచాయతీ శివారు కురుమ పల్లి లో హనుమాన్ ఆలయ నిర్మాణానికి సర్పంచ్ కాసు రమ కుమార్ దంపతులు ఆదివారం ఘనంగా భూమి పూజ చేశారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. ఈశాన్య మూలలో నిధుల నిక్షేపణ, శంకుస్థాపన కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాసు రామ కుమార్ దంపతులు మాట్లాడుతూ గ్రామస్తుల చిరకాల స్వప్నమైన ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణం త్వరలో పూర్తికానుందని చెప్పారు. ఆలయ నిర్మాణం వల్ల గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యం పెరుగుతుందని, అందరి సహకారంతో త్వరలోనే ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు, యువకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాత్రికేయులు సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలి

**సర్పంచ్ చాట్ల**

**మొగుళ్లపల్లి, మే 03, ప్రభాత వార్త:**



నిబద్ధత, ధైర్యం, బాధ్యతతో పనిచేసే పాత్రికేయులు సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని స్థానిక సర్పంచ్ చాట్ల విజయ అన్నారు. ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆమె మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో పత్రిక స్వేచ్ఛ, సత్యాన్వేషణ, సమాజ హితానికి పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమన్నారు.ప్రజల గొంతుకగా నిలిచి సమాజ పురోగతికి తోడ్పడుతున్న పత్రిక రంగం సేవలు అభినందనీయమన్నారు. మీడియాను ప్రభుత్వం ప్రజల మధ్య వారధిగా పేర్కొంటారని ఖచ్చితంగా సమాచారాన్ని నిర్భయంగా అందించడమే మీడియా లక్ష్యమన్నారు.ప్రస్తుతం ప్రభుత్వాలు, సంస్థలు వివిధ వ్యక్తులు మీడియాపై ఆంక్షలు విధించి పత్రికా స్వేచ్ఛకు ఆటంకం కలిగించే పరిస్థితులు నెలకొన్నాయని పత్రిక సంస్థలు విలేకరులపై భౌతిక దాడులు పెరిగిపోతున్నాయని వీటన్నింటి నుంచి మీడియాను రక్షించే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ప్రాథమిక హక్కుల్లో ఒకటైన భావ ప్రకటన స్వేచ్ఛను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం మే 3న ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు .ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి

**కాటారం, మే 3, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆదేశాల మేరకు కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నేడు సోమవారం డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఇంచార్జ్ సబ్ కలెక్టర్ హరికృష్ణ ఆదివారం ప్రకటనలో తెలిపారు. గతంలో కేవలం జిల్లా కలెక్టరేట్ లో మాత్రమే నిర్వహించే ప్రజావాణిని, ఇకపై రెవెన్యూ డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహించాలని ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో, కాటారం డివిజన్ పరిధిలోని ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. డివిజన్ వ్యాప్తంగా ఉన్న ప్రజలు తమ వ్యక్తిగత లేదా సామాజిక సమస్యలకు సంబంధించి లిఖితపూర్వక దరఖాస్తులతో హాజరుకావాలని హరికృష్ణ సూచించారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారుల ద్వారా సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## పలిమెల గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు

**మంత్రివర్యుల చొరవతో పలిమెల అభివృద్ధి**

**మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్**

**పలిమెల,మే 03,ప్రభాత వార్త:**



పలిమెల గ్రామపంచాయతీ అభివృద్ధి దిశగా మరో అడుగు పడింది. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి గాను సి ఆర్ ఆర్ (ఎస్ సి కంపోనెంట్) నిధుల కింద రూ.10 లక్షలను మంజూరు చేసిన మంత్రివర్యులు శ్రీధర్ బాబుకు గ్రామస్థులు సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టబడనున్నారు.పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలతతిరుపతి మాట్లాడుతూ, గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా మంత్రివర్యులు శ్రీధర్ బాబు చొరవతో మండలంలో సమగ్ర అభివృద్ధి జరుగుతోందని ఆమె హర్షం వ్యక్తం చేశారు.గ్రామ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సోలార్ సిస్టం ఏర్పాటు చేసుకొని సబ్సిడీ పొందాలి

**మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్**

**గణపురం, మే 03, ప్రభాతవార్త,**

సోలార్ సిస్టం ఏర్పాటు చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ పొందాలని భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఘనపురం మండల కేంద్రంలో మొట్టమొదటిసారి ఎస్ 2 ఎం గ్రీన్ ఎనర్జీ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో ఒల్లాల రాజు గౌడ్ నివాసంలో సోలార్ త్రీ కిలో వాట్స్ అప్ ఇన్స్టాలేషన్ చేయగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 3 కిలో వాట్స్ నుండి 10 కిలో వాట్స్ వరకు 78 వేల సబ్సిడీ ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సందర్భంగా సోలార్ మేనేజింగ్ డైరెక్టర్ తడక శ్రీధర్ గౌడ్ డైరెక్టర్ దాశరధి ఒల్లాల సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ దేవాలయ పునః నిర్మాణానికి అంకురార్పణ

**స్వామివారికి పంచామృత అభిషేకం, హోమం**

**శాస్త్రోక్తంగా క్రతువులు నిర్వహించిన వేద పండితులు**

**గణపురం, మే 03, ప్రభాతవార్త,**



గణప సముద్రం సరస్సు కట్టపై కొలువైన శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయ పునః నిర్మాణ పనులకు ఆదివారం అంకురార్పణ జరిగింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా అందులో భాగంగా స్వామివారి మూలవిరాట్ తరలింపుకు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలచార్యులు, గోవర్ధన లక్ష్మణ చారి, నమిలిగొండ రామకృష్ణ చారి, సముద్రాల శ్రీధరా చారి రాఘవాచారి ల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం ఆలయ ప్రాంగణంలో హోమం, న్యాసము, భూమి పూజ నిర్వహించారు. గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, రంగు విశ్వేశ్వర్ శైలజ దంపతులు ఉప సర్పంచ్ ఒరుగంటి కృష్ణ గౌడ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కైలాపూర్ సర్పంచ్

**ఆర్థిక సహాయం అందజేత**

**చిట్యాల, మే 03 ప్రభాతవార్త :**



మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన సుంచు మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామ సర్పంచ్ కొడారి ఓదెలు ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ2 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మల్లమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట గ్రామ పెద్దలు కన్నవేణి రాజయ్య, రాయకోమురు, మేకల భూమయ్య, యూత్ నాయకులు సంద మహేందర్, జంబుల రాజు, వేముల హరీష్, ఉద్ధమారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య తీర్చడానికై నూతన బావికి శంకుస్థాపన

బయ్యారం,మే3,ప్రభాతవార్త:



మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తకుంట నందు గ్రామ ప్రజల త్రాగునీటి కొరతను తీర్చుటకు సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ నూతన బావిని తవ్వించడానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావి వీరభద్రరావు, వార్డు సభ్యులు చల్లా సురేష్, రాంబాబు, శ్రీను, స్వరూప, బుజ్జి, శివయ్య, కోటేశ్వరరావు, రామ్మూర్తి, శ్రీనివాసరావు, దుర్గారావు, వెంకటేశ్వర రావు, వెంకటరామారావు, బలరాజు, సారయ్య, నర్సయ్య, శ్రీను, రాందాస్, రాంబాబు, భాస్కర్, రామాచారి, జగన్మోహన్‌రావు, రాజు, రఘుపతి, ఉదయ్, శివాజి తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రాంపురంలో మంచినీటి సమస్యను పట్టించుకోని పాలకవర్గం

బయ్యారం,మే3,ప్రభాతవార్త:



బయ్యారం మండలం వెంకట్రాం పురం గ్రామపంచాయతీలో గత పది రోజులుగా మంచినీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా నీటి సమస్యను పరిష్కరించాల్సిన గ్రామపంచాయతీ పాలకవర్గం నిమ్మకునీ రెత్తనట్లు వ్యవహరిస్తుందని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నీటి సరఫరాలో ఆదర్శవంతంగా నిలిచిన వెంకట్రాంపురం మంచినీటి పథకం నేడు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటూ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారుల, పంచాయతీ పాలకవర్గం నిర్లక్ష్యమే దీనంతటికి కారణం అన్నారు. గతంలో రక్షిత మంచినీటి స్కీంలో భాగంగా వెంకట్రాపురం గ్రామానికి మంజూరైన నిధులతో మంచినీటి బావి పైప్‌లైన్ మోటార్లు సమకూర్చుకొని ఎలాంటి నీటి కొరత లేకుండా సరఫరా చేయడం జరిగేదన్నారు. గత 20రోజులుగా ప్రజల నీటి సమస్యలకు పాలకవర్గం కారణమైందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మోటారు, పైప్‌లైన్‌ను రిపేరు చేయించి నీటి వనరులను వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మోడీ బహిరంగ సభకు పెద్దఎత్తున తరలిరావాలి

బయ్యారం,మే3,ప్రభాతవార్త:



ప్రధాని మోడీ తెలంగాణ రాష్ట్ర పర్య టన నేపథ్యంలో మోడీ బహిరంగ సభకు పెద్దఎత్తున ప్రజలు తరలిరావాలని బీజేపీ బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 10న పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధాని మోడీ బహిరంగ సభ జరుగనుందని మండల నలుమూలల నుండి ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. మోడీ నాయకత్వంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో బీజెపికి అనుకూలమైన పవనాలు వీస్తున్నాయన్నారు. మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరువైయ్యాయన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## కోయగూడెంలో గాలిదుమారానికి నెలకొరిగిన చెట్లు, విద్యుత్ స్థంభాలు

**-సహాయక చర్యలు చేపట్టిన సర్పంచ్ లింగానాయక్**

బయ్యారం,మే3,ప్రభాతవార్త:



బయ్యారం మండలం కోయగూడెం గ్రామపంచాయతీలో ఆదివారం సాయంత్రం తీవ్రమైన గాలిదుమారంతో గ్రామంలో అనేక చెట్లు, విద్యుత్ స్థంభాలు నెలకొరిగాయి. సహాయక చర్యల్లో పాల్గొన్న సర్పంచ్ లింగానాయక్ పంచాయతీ సిబ్బంది, ప్రజలతో రోడ్డుపై చెట్లను తొలగించారు. పాలకవర్గం చేస్తున్న చర్యల పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని సర్పంచ్ సూచించారు. గ్రామంలో నెలకొరిగిన విద్యుత్ స్థంభాలను ముట్టకోవడం లాంటి చర్యలకు పాల్పడవద్దని కోరారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

బయ్యారం,మే3,ప్రభాతవార్త:



గోవులను అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్సై ప్రశాంత్‌బాబు ఆదివారం తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు ఇల్లందు, మహబూబాబాద్ ప్రధాన రహదారి నామాలపాడులో వాహన తనిఖీ చెక్‌పోస్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా గోవులను అక్రమ రవాణా చేసేనత చట్టపరమైన చర్యలు తీసుకొని వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కాజా మైనుద్దిన్, పాపారావు, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో అవస్థలు

**- రైతుల నష్టాలపై మాజీ మంత్రి రెడ్యానాయక్ ఆగ్రహం**

మరిపెడ, మే3, (ప్రభాత వార్త):



మరిపెడ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ శాసనసభ్యులు శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్, మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం రెడ్యా నాయక్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిరక్ష ్యం కారణంగా రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ!!రైతులు పండించే ప్రతి పంటను సంపూర్ణంగా కొనుగోలు చేస్తామని, అదనంగా రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించిన విషయాన్ని ప్రస్తావించారు.ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలు సక్రమంగా పనిచేయడం లేదని, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎలాంటి ఆంక్షలు లేకుండా వరి, మక్క, జొన్నల వంటి పంటలను సంపూర్ణంగా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా ప్రస్తుతం కూడా ఎలాంటి సీలింగ్ లేకుండా అన్ని పంటలను సంపూర్ణంగా కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల, పట్టణ మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, మండల నాయకులు, గ్రామ శాఖ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## పిడుగు పడి వ్యక్తి మృతి

కురవి,మే3,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి పిడుగు పడి వ్యక్తి మృతిచెందిన ఘటన కురవి మండలం సుదనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే జిల్లాలో గాలిదుమారంతో భారీ వర్షం కురువడంతో కురవి మండలం సుదనపల్లిగ్రామంలోని కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న నీలం వెంకన్న(40) పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతిచెందాడు.

## పంట నష్టపోయిన కౌలురైతును ఆదుకోవాలి

గార్ల,మే3,ప్రభాతవార్త:



వేసవికాలంలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో ఎండ తాకిడికి తన రెండు ఎకరాల గ్రాగన్‌ఫ్రూట్ తోటలో సగానికి పైగా మొక్కలు ఎండిపోయాయని నష్టపోయిన పంటకు ఆర్థిక నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కౌలు రైతు మహ్మద్ రహింఖాన్ ప్రభుత్వాన్ని కోరారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో రెండు ఏకరాల డ్రాగన్ ఫ్రూట్ తోటను మూడు సంవత్సరాలు పాటు కౌలుకు తీసుకొని సాగుచేస్తున్నానని గత కొన్ని రోజులుగా అధికంగా నమోదు అవుతున్న ఎండ తీవ్రత, వడగాలుల దాటికి సగానికిపైగా పంట ఎండిపోయి కాలిపోయిన స్థితికి చేరాయని, ఒక్కో మొక్కకు రూ.300ఖర్చు చేసి డ్రిప్ ఇరిగేషన్‌తో సుమారు 6లక్షల వరకు పెట్టుబడి పెట్టి కంటికి రెప్పలా కాపాడుకుంటుండగా చేతికందే దశలో సగం తోట వాడిపోగా మిగిలిన మొక్కలు కూడా ఎండ తీవ్రతకు దెబ్బతినేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

## ఎంపి బలరాంనాయక్‌ను కలసిన మండల నాయకులు

గార్ల,మే3,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎంపి పోరిక బలరాంనాయక్‌ను గార్ల మండల కాంగ్రెస్ నాయకులు జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో పార్టీ ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించినట్లు తెలిపారు. పార్టీకి అండగా నిలబడి నిరంతరం శ్రమిస్తున్న కార్యకర్తలను కాపాడుకోవడం అత్యంత అవసరమని వారి భవిష్యత్తు కోసం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం గార్లలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమర్థవంతమైన నాయకత్వం, కార్యాచరణ అవసరమని పార్టీకి కట్టుబడి ఉన్న ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఎంపిని కలసిన వారిలో మండా రాముగౌడ్, శ్రీనివాస్, వెంకట్‌లాల్, జగన్నాథం, శ్రీను తదితరులు ఉన్నారు.



# పారు వేటకు బయలుదేరిన లక్ష్మీ నృరసింహస్వామి

*నర్సింహులపేట,మే03 ప్రభాతవార్త*

నర్సింహులపేట మండల కేంద్రంలోని కపిలగిరి కొండపై వెలసిన శ్రీ చెంచు లక్ష్మి శ్రీ,ఆదిలక్ష్మి శ్రీ లక్ష్మి శ్రీ నరసింహస్వామి అధ్యాయనోత్సవ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం సాయంత్రం లక్ష్మీ శ్రీ నరసింహస్వామి (పారువేట) బండ్ల తిరుగుట కార్యక్రమంలో అశ్వవాహనంపై బయలు దేరిన స్వామి వారిని పలహారం గుండు చుట్టూ తిప్పారు.ప్రధానార్చకులు శ్రీ కుమారాచార్యుల పర్యవేక్షణలో స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను గరుడ వాహనంపై గ్రామంలోని పురవీధులలో ఊరేగించారు.మహిళలు మంగళ హారతితో స్వాగతం పలికారు. చెంచు కళాకారుల నృత్యాలు భక్తులను అలరించాయి.బండ్ల తిరుగుట కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై భానోత్ వెంకన్న పర్యవేక్షణలో బందోబస్తును నిర్వహించారు.శ్రీ యోగానంద సేవా సమితి సభ్యులు భక్తులకు వసతులను సమకూర్చారు.



# పిడుగుపాటుతో రెండు మేకలు మృతి

*నర్సింహులపేట మే 3 ప్రభాతవార్త*

మండలంలో ఆదివారం కురిసిన వర్షం ఈదురు గాలులు పిడుగుపాటుతో నర్సింహులపేట మండలం కౌసల్యదేపల్లి గ్రామానికి చెందిన ఎరుపుల వెంకన్నకు చెందిన రెండు మేకలు పిడుగుపాటుతో మృతి మృతి చెందడంతో నిరుపేద కుటుంబానికి చెందిన వెంకన్న తనకున్న రెండు మేకలు పిడుగుపాటుతో మృతి చెందడంతో సుమారు 30 వేలు రూపాయలు నష్టం వాటిల్లిందని నిరుపేద కుటుంబానికి చెందిన తనను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.



# అక్రమ ఇసుక లారీ పట్టివేత

*దమ్మపేట రూరల్ మే 3 ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వం అనుమతి లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి అక్రమంగా తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించిన ఇసుక లారీని ఆదివారం పోలీసులు పట్టుకున్నామని ఎస్సై తెలిపారు. పట్టుకున్న లారీపై కేసు నమోదు చేశారు. ఇసుకను ఎవరైతే దమ్మపేట మండలంలోకి తీసుకొని వస్తున్నారో వారిని ముద్దాయిలుగా చేర్చి కేసును నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. అక్రమ ఇసుక రవాణా లో ఉన్న ముద్దాయిలను బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుకను అక్రమ రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

# ఐదు లారీలు, ఒక జేసీబీ ను సీజ్ చేసిన జిల్లా పోలీసులు

*కొత్తగూడెం క్రైమ్, మే 3 ప్రభాతవార్త:*

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఆదివారం ఉదయం ఐదు లారీలు, ఒక జేసిబీ ను జిల్లా పోలీసులు సీజ్ చేయడం జరిగింది. పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు లారీలను, దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక లారీ, బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు లారీలు, ఒక జెసీబీను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సంబంధిత శాఖాధికారులతో సమన్వయం పాటిస్తూ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పట్టుబడిన ఇసుక అక్రమ రవాణాదారులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# రైతన్న కన్నీటికి కాంగ్రెస్సే కారణం

## మాజీ ఎంపీ మాలోతు కవి

*నెల్లికుదురు మే 3 ప్రభాతవార్త :*

రాష్ట్రంలో రైతన్న కన్నీటికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోతు కవిత అన్నారు ఆదివారం అకాల వర్షాల కారణంగా మండలంలోని నర్సింహులగూడెం, శ్రీ రామగిరి



గ్రామాల్లో మార్కెట్ సెంటర్లలో వరి ధాన్యం తడుస్తున్న నేపథ్యంలో స్వయంగా వర్షంలో తడుస్తూ రైతుల వరి ధాన్యం రాశుల మధ్యలో కలియతిరిగారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు గతంలో అనేక మార్లు ప్రభుత్వానికి అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉందని కొనుగోలు త్వరితగతిన ప్రారంభించాలని ఎన్నిసార్లు చెప్పినా ప్రభుత్వ యంత్రాంగం పెడచెవిన పెట్టారని అనుకున్నట్లుగానే అకాల వర్షాలతో రైతుల ధాన్యం తడుస్తుందని దీనికి ఎవరు బాధ్యత ఇస్తారని అన్నారు తడిసిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేసి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని వీలైనంత త్వరగా కాంటాలు నిర్వహించి లారీల ద్వారా ధాన్యం తరలించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ యంత్రాంగం వీడి ప్రతి గింజ కొనుగోలు చేసే వరకు విడిచి పెట్టమని రైతులు ఆందోళన చెందవద్దని వారికి ధైర్యం చెప్పారు

# ఐకెపి సెంటర్లో రైతుల గోస గోఅకాల వర్షం..

## తడిసిన ధాన్యం.

## వరదాలు ఇవ్వని పిఎసిఎస్ కేంద్రం నిర్వహకులు

## ధాన్యం పోసి 20 రోజులు గడుస్తున్నా

## కొనుగోళ్లు ప్రారంభం కాలేదని రైతుల ఆవేదన

*నర్సింహులపేట,మే03 ప్రభాతవార్త*

జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది.అకాల వర్షాలతో చేతికంది వచ్చిన వరి ధాన్యంతో పాటు మక్కలు కూడా తడిసి ముద్దయ్యాయి.తూకాలకు సిద్ధం చేసిన దాన్యం బస్తాల కిందికి వర్షం నీరు వచ్చి చేరింది.కేంద్రాల్లో దాన్యం పోసి 20 రోజులు గడుస్తున్నా కొనుగోళ్లు ప్రారంభించ లేదని,తీరా అకాల వర్షంతో దాన్యం తడిసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పిఎసిఎస్ కేంద్రం నిర్వాహకులు పరదాలు ఇవ్వడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తడిసిన ధాన్యాన్ని కూడా కొనాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.








# పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం

*నెల్లికుదురు మే 3 ప్రభాతవార్త :*

పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం లోనే సాధ్యం అవుతుందని అందుకు నిదర్శనం ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లే సాక్ష్యం అని నెల్లికుదురు సర్పంచ్ పులి వెంకన్న అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ



కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు పేదలకు గౌరవప్రదమైన ఇల్లు నిర్మించడానికి వారి సొంత స్థలంలో రూ" 5 లక్షలు ప్రభుత్వ మంజూరు చేస్తుందని భూమిలేని నిరుపేదలకు వితంతువులకు దళిత గిరిజన వికలాంగుల కు ప్రాధాన్యతనిస్తూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు ప్రభుత్వం చేస్తుందని అన్నారు ప్రాధాన్యత క్రమంలో రెండవ విడత అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయన్నారు బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంచాల వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్ది రాజేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మోనేందర్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు ఆకుల నరసయ్య, మాజీ డైరెక్టర్ పులి శ్రీనివాస్ ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు సురేష్ దంపతులు పాల్గొన్నారు

# లింగయ్య మృతి పట్ల జేఎంఎం సంతాపం

*నెల్లికుదురు మే 3 ప్రభాతవార్త :*

అనారోగ్య కారణాలవల్ల శనివారం మృతి చెందిన జాతీయ మాల మహానాడు కార్యకర్త పిల్లి లింగయ్య భౌతిక కాయానికి ఆ సంఘం రాష్ట్ర



అధ్యక్షులు పిల్లి సుధాకర్ జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ ఆదివారం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు వారు మాట్లాడుతూ లింగయ్య జాతీయమాల మహానాడు ఉద్యమంలో చురుకుగా పాల్గొనే వాడని నిబద్ధతగల కార్యకర్త మృతి చెందడం బాధాకరమన్నారు ఈ సందర్భంగా వారి వెంట అద్దంకి సైన్యం యువసేన ల వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు గార ఉపేందర్, జిల్లా నాయకులు దాసరి యాకయ్య, బూరుగుల రజిన్ , మయ్య ప్రదీప్, పత్తి రఘు తదితరులు ఉన్నారు

# మండలంలో దొంగల బీవత్సం......

## బంగారం నగదు అపహరణ...

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్న పోలీసులు

*చంద్రుగొంప్రభాతవార్త*

చంద్రుగొండ మండలంలోని గత కొన్ని నెలల నుండి దొంగలు భీమత్యం సృష్టిస్తున్నారు .... వివరాల్లోకి వెళ్తే చంద్రుగొంమండలం చంద్రుగొండ గ్రామ పంచాయతీ అంబేద్కర్ నగర్ కుచెందిన వాడపల్లి వెంకటి తెలిపిన వివరాల ప్రకారం కుటుంబం తో. గత నెల 29 4 2026న రాత్రి ఎనిమిది గంటల సమయంలో. భార్య వెంకటమ్మతో కలిసి ఇంటికి తాళం వేసి ఏన్కూర్ మండలం లింగన్నపేట గ్రామం లో బంధువుల వివాహానికి వెళ్ళినారు తిరిగి శనివారం రాత్రి తొమ్మిది గంటల సమయం కి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులు తాళం పగలగొట్టి ఉండగా ఇంట్లో సామాన్లు చిందరవందరగా పడి ఉన్నాయి బీరువా లాకర్లో దాచిన ఆరు గ్రాముల బంగారం మరియు నగదు 40000 కనిపించలేదు ఎవరో గుర్తు తెలియని దొంగలు ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళం కలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి పై న తెలపబడిన సొత్తును తొలగించినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా చంద్రుగొండ పోలీసులు కేసు నమోదు చేసి సీఐ శ్రీలక్ష్మి శ్రీ తన సిబ్బందితో ఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి దర్యాప్తు చేసినారు. దొంగల ఆచూపు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టేమని వారు తెలిపారు

## కొనుగోలు కేంద్రాల అక్రమాల పై విచారణ చేపట్టాలి

*కొత్తగూడ, మే 3, ప్రభాతవార్త*

కొత్తగూడ, గంగారం మండలాల్లో వడ్డీ వ్యాపారుల కబంధహస్తాల్లో రైతు బలి అవుతున్నాడని, కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అక్రమాలపై అధికారులు సమగ్ర విచారణ చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధారణంగా కొనుగోలు కేంద్రాలను రైతు సంఘాలు లేదా ఐకేపీ గ్రూపులు నిర్వహించాలి కానీ కొత్తగూడ, గంగారం మండలాల్లో వడ్డీ వ్యాపారులు తెరవెనుక ఉండి, అధికారుల అండదండలతో పైరవీలు చేసి ఈ కేంద్రాలను చేజిక్కించుకున్నారని, రైతులకు ముందే అప్పులు ఇచ్చి, పంటను తక్కువ ధరకు కొల్లగొట్టడానికి, తూకంలో మోసం చేయడానికి వారు ఈ కేంద్రాలను ఆయుధంగా వాడుకుంటున్నారని అన్నారు. గత సీజన్లలో ఇదే కొనుగోలు కేంద్రాల్లో నిర్వహణ లోపాలు జరిగాయని, ఆ తప్పులను సరిదిద్ది, బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఇప్పుడు మళ్ళీ అవే శక్తులకు సెంటర్ల నిర్వహణను అప్పగించడం అక్రమార్కులకు క్లీన్ చిట్



ఇస్తున్నారని అర్థం అవుతుందని అన్నారు. ఈసారి కూడా రైతులను మోసం చేసేందుకు వడ్డీ వ్యాపారులు పక్కా ప్రణాళికతో సిద్ధమయ్యారని, రైతు నుండి నేరుగా కాకుండా, మధ్యవర్తుల ద్వారా పంట సేకరిస్తూ తేమ శాతం పేరుతో కోతలు పెట్టి మద్దతు ధర దక్కకుండా చేస్తున్నారని, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే ఈ రెండు మండలాల్లో పర్యటించి, రైతులకు అప్పులిచ్చే వడ్డీ వ్యాపారులు కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఉండకూడదనే నిబంధనను కఠినంగా అమలు చేయాలని, ప్రతి సెంటర్ వద్ద ఒక ప్రత్యేక ప్రభుత్వ నోడల్ అధికారిని నియమించి, తూకం నుండి పేమెంట్ వరకు పర్యవేక్షి ంచాలని, రైతులకు న్యాయం జరగని పక్షంలో అధికారుల కార్యాలయాల ముట్టడించి, అక్రమ కొనుగోలు కేంద్రాలు ముగించేంతవరకు మా పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

శ్రీ వెంకరేశ్వర స్వామి హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో సుందరగిరి ఉప మండల కేంద్రంలో హిందూ సమ్మేళనం ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ విభాగ్ సంపర్క ప్రముఖ్ కుమ్మరికుంట సుధాకర్ జీ మాట్లాడుతూ హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు హిందూ




ఐక్యత అత్యంత అవసరమని, కుల ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి హిందువులందరూ ఒకే కుటుంబంగా భావించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ కాలంలో సంఘం దేశహితం, మాతృభూమి సేవ, హిందూ సంస్కృతి పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసిందన్నారు. వందేళ్ల ఉత్సవాల భాగంగా 'పంచ పరివర్తన్' దిశగా సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. సామాజిక సమరసత, సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, కుటుంబ ప్రబోధన్, పౌర నియమావళి వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా సంఘం కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ సనకసనంద మహారాజ్ స్వామి, తిప్పర్తి రమాదేవి తదితరులు మాట్లాడుతూ, సనాతన ధర్మం, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. దేశభక్తి, జాతీయ భావం పెంపొందించుకోవాలని, విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో హిందూ ఐక్యత అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు శ్రీ రామోజు రాజ్ కుమార్ సమితి బాధ్యులు, సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగ శిరీష వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అలరించిన ఆఖరి రోజు వేడుకలు .. ముగిసిన వార్షిక బ్రహ్మోత్సవాలు

*గూడూరు, మే 3, ప్రభాతవార్త*

గూడూరు పట్టణంలో వారం రోజులపాటు ఆధ్యాత్మిక వాతావరణాన్ని వ్యాపింపజేసిన లక్ష్మీ ౹నారాయణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందడి ఆదివారం రాత్రితో ముగిసింది. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలు నిర్వహించే ఆనవాయితీలో భాగంగా గత నెల 27 నుండి ప్రారంభమైన స్వామివారి అధ్యయనోత్సవాలు, బ్రహ్మోత్సవాలు వారం రోజులపాటు కన్నుల పండుగగా జరిగాయి. భక్తులు తన్మయత్వంతో ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారి కల్యాణోత్సవంతో సహా ఇతర పూజా కార్యక్రమాలు, హోమాలను భక్తి ప్రపత్తులతో వీక్షి ంచారు. పట్టణ వ్యాప్తంగా లౌడ్ స్పీకర్స్ ఏర్పాటు చేయడంతో ప్రతినిత్యం అర్చకుల వేదమంత్రాలతో పట్టణం మారుమోగింది. ఆధ్యాత్మిక సందడి ఏర్పడింది. బ్రహ్మోత్సవాలలో చివరి రోజు అయిన ఆదివారం ఉదయం దోపు సేవతో కార్యక్రమాలు ప్రారంభం కాగా స్వామివారిని హనుమంత, గరుడ వాహనాలపై, అమ్మవారిని పల్లకిపై వేంచేపు చేసి పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఊరేగించారు. దోపు సేవ తర్వాత ఆలయ ప్రాంగణంలో వసంతోత్సవం వేడుకను కనువిందుగా నిర్వహించిన అర్చకులు దాని కొనసాగింపుగా చక్ర తీర్థ కార్యక్రమం కూడా నిర్వహించారు. సాయంత్రం శేష వాహన సేవ నిర్వహించి కళ్యాణ మండపం పై శ్రీ పుష్పయాగం నిర్వహించారు. అనంతరం ధ్వజ స్తంభంపై గరుడ ధ్వజ పట ఉద్వాసన, ద్వాదశ ఆరాధనలు నిర్వహించి బ్రహ్మోత్సవాలను పరిసమాప్తం చేశారు. ఆలయ స్థానాచార్యులు వేదాంతం వరద రాజాచార్యులు, అర్చకులు వేణుగోపాలచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక అర్చక బృందం వారం రోజులపాటు పూజలు, హోమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మలు నాయక్ తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, లక్ష్మీ ౹నారాయణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.





# రెనే హాస్పిటల్ ఆధ్వర్యంలో లైవ్ సర్జరీ సీపీడీ

## తక్కువ ఖర్చుతో ఆధునిక వైద్యం డా. బంగారి స్వామి

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

కరీంనగర్‌లోని రెనే హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన "రెనే నీ రీప్లేస్‌మెంట్ లైవ్ సర్జరీ సీపీడీ - 2026" కార్యక్రమం విజయవంతమైంది. వైద్య రంగంలో వస్తున్న అత్యాధునిక మార్పులపై అవగాహన కల్పించేందుకు కరీంనగర్ లో నిర్వహించిన ఈ సదస్సుకు తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 220 మంది ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమం సందర్భంగా రెనే హాస్పిటల్‌లో ఆరు మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సర్జరీలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో త్రిధా హోటల్స్‌లోని ఉత్సవ్ హాల్‌కు ప్రత్యక్ష ప్రసారం చేశారు. అక్కడ ఉన్న వైద్యులు ఈ శస్త్రచికిత్సలను వీక్షి స్తూ, నిపుణులైన సర్జన్ల నుండి విలువైన సూచనలు, మెళకువలను తెలుసుకున్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైద్య రంగంలో నిరంతర అభ్యాసం ఎంతో అవసరమని తెలిపారు. ఇలాంటి లైవ్ సర్జరీల ద్వారా యువ వైద్యులకు మంచి అవగాహన లభిస్తుందని పేర్కొన్నారు. అతిథులుగా డాక్టర్ అఖిల్ దాడి, డాక్టర్ రజిని ప్రియదర్శిని పాల్గొన్నారు. రెనే హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ.. తెలంగాణలో హైదరాబాద్ మినహా, రోబోటిక్ విధానంలో మోకాలి కీలు మార్పిడి చికిత్సను కేవలం రెనే హాస్పిటల్‌లోనే అందుబాటులోకి తీసుకురావడం గర్వకారణంగా ఉందన్నారు. ఎంతో ఖరీదైన ఈ చికిత్సను మన ప్రాంత ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో అందించడమే తమ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ బంగారి స్వామి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్ముగం, డాక్టర్ రత్నాకర్ రావు, డాక్టర్ కృష్ణ కిరణ్, డాక్టర్ ఆదర్శ్ అన్నపరెడ్డి, డాక్టర్ అఖిల సుందర్, కరీంనగర్ ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ, తానా కరీంనగర్ కోశాధికారి డాక్టర్ వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..





## వైభవంగా వెంకటేశ్వర స్వామి జాతర..

*మానకొండూరు, ప్రభాతవార్త :*

మానకొండూరు మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం వెంకటేశ్వర స్వామి జాతర కార్యక్రమం వైభవంగా జరిగింది. జాతరకు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, కరీంనగర్ పట్టణం నుండి, తిమ్మాపూర్ మండలం నుండి ప్రజలు తరలివచ్చారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసచారి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యం కోసం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి జాతరలో మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు, మార్కెట్ చైర్మన్ మద్రి ఓదెలు, జగ్గయ్యపల్లి, మానకొండూర్ సర్పంచ్ పాకాల వందన రెడ్డి, తాళ్లపల్లి వర్షిని శేఖర్ గౌడ్, నందగిరి రవీంద్ర చారి, దవ్వ శ్రీనివాస్ రెడ్డి, తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, బుర్ర శ్రీధర్ గౌడ్, ఏగాపుల శ్రీనివాస్ గౌడ్, పిట్టల మధు, నెల్లి మురళి, కొండ్ర సురేష్, పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో నీట్ పరీక్షలు

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లాలో నిర్వహించిన నీట్ పరీక్ష ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా



ప్రశాంత వాతావరణంలో జరిగిందని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ తెలిపారు. ఆదివారం జిల్లాలో నీట్ పరీక్ష జరుగుతున్న ఏబీవీ డిగ్రీ కాలేజ్, అలాగే పెంబర్తిలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలకేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షకేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్ వినియోగించిన విధానాన్ని పరిశీలించి అలాగే పరీక్షలకు



ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు, గైర్హాజరుశాతం వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు విద్యార్థులకు ఎటువంటి అంతరాయం,



సమస్యలు ఉత్పన్నం కలుగకుండా ఇన్విజిలేటర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని తెలిపారు. పరీక్షాకేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాల నిఘాతోపాటు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని కలెక్టర్



పేర్కొన్నారు. పరీక్ష పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇతరులను పరీక్షాకేంద్రాలలోకి అనుమతించకూడదని కలెక్టర్ స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, పోలీసు అధికారులు, నీట్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నల్లాలు ఉన్నాయ్.. రికార్డుల్లో మాత్రం గల్లంతు..!

**- మున్సిపల్ ఆదాయానికి భారీ గండి**

**- పైరవీలతో కనెక్షన్ల మాయం..?**

జనగామ, మే 3 ప్రభాతవార్త :

జనగామ మున్సిపల్ పరిధిలో నల్లా (వాటర్) కనెక్షన్ల నమోదులో భారీలోపాలు వెలుగుచూస్తున్నాయి... ఒకవైపు ఉన్న నల్లా కనెక్షన్లకు బిల్లులు ఆన్‌లైన్‌లో నమోదు కాకపోవడం, మరోవైపు కొన్ని కనెక్షన్లే పూర్తిగా ఆన్‌లైన్‌లో లేకపోవడం మున్సిపల్ వ్యవస్థలో ఉన్న లోపాలను బయటపెడుతోంది. ఇటీవల బిల్ కలెక్టర్లు, వాటర్‌మెన్‌లు వారి పరిధిలో ఇంటి పన్నులకోసం వెళ్ళినప్పుడు అనేక నల్లా కనెక్షన్లు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదని గుర్తించినట్లు సమాచారం. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల



దృష్టికి తీసుకెళ్లగా, కొన్ని కనెక్షన్లను మాత్రమే



ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలుస్తోంది. ప్రత్యేకంగా 2019లో మిషన్ భగీరథ" కింద అమలు చేసిన ఒక రూపాయి నల్లా కనెక్షన్ పథకం ద్వారా ఇచ్చిన కనెక్షన్లలోనే అధికభాగం ఆన్‌లైన్‌లో నమోదు కాకపోయినట్లు సమాచారం. ఆసమయంలో డిజిటల్ నమోదు వ్యవస్థ సమగ్రంగా అమలులో ఉన్న కూడా ఈపరిస్థితికి కారణమని ఎలా ఉన్నది అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. అయితే మిగిలిన కనెక్షన్ల సంఖ్య ఎంత? వాటి స్థితిగతులపై స్పష్టత లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇదిలా ఉండగా, కొంతమంది ప్రజాప్రతినిధుల పైరవీలతో కొన్ని నల్లా కనెక్షన్లు ఆన్‌లైన్‌లో నమోదు కాకుండా ఉంచడమే కాకుండా, కొన్నిసార్లు మున్సిపల్ రికార్డులనుంచే తొలగించబడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆన్‌లైన్‌లో నమోదు కాని కనెక్షన్ల కారణంగా గత కొన్నేళ్లుగా మున్సిపల్ ఆదాయానికి గండిపడినట్లు తెలుస్తోంది. బిల్లులు చెల్లించినప్పటికీ సిస్టంలో నమోదు కాకపోవడం, ఇంట్లో నల్లా కనెక్షన్ ఉన్నాకూడా అధికారిక రికార్డుల్లో కనిపించకపోవడం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అన్ని



నల్లా కనెక్షన్లను తక్షణం ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతోపాటు, గత రికార్డులపై పూర్తిస్థాయి ఆడిట్ నిర్వహించి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించిన సుదీక్షకు సత్కారం

బచ్చన్నపేట, మే 3 ప్రభాతవార్త :

జిల్లెల సిద్ధారెడ్డి మనుమరాలు సుదీక్షకు పదవ తరగతిలో రాష్ట్రస్థాయిలో పదిలోపు ర్యాంకు సాధించి 591మార్కులతో ప్రతిభ కనబర్చింది. ఈ సందర్భంగా మండల నాయకులు ఈదులకంటి ప్రతాపరెడ్డి, వేముల బాలరాజు, నర్ర కరుణాకర్‌రెడ్డి ఆ అమ్మాయిని ఆశీర్వదించి శాలువలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి మార్కులు సాధించి తాతకు తగ్గ మనవరాలుగా పేరు తెచ్చినందుకు అభినందించారు. పై చదువులలో రాణించి మండలానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఎక్కడ చదివిన ఎంతఎత్తు ఎదిగిన కన్న ఊరును మరవద్దని



గుర్తు చేశారు. ఉన్నత శిఖరాలకు ఎదిగినప్పుడు గ్రామాభివృద్ధికి, ప్రజలకు తోచిన సహాయం చేయడానికి ఎప్పుడూ ముందు ఉండాలని కోరారు.

# రైతులు అధైర్య పడొద్దు..అండగా ఉంటాం

**ప్రతి గింజను కొనుగోలు చేస్తాం**

**ఇబ్బందులు ఎదురైతే నా దృష్టికి తీసుకురండి**

**మల్లంపల్లి లో కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి**

**మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

మల్లంపల్లి, ప్రభాతవార్త:



మక్కజొన్న రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని, వారికి అండగా ఉంటామని, రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఈ మేరకు ఆదివారం మల్లంపల్లి మండల కేంద్రంలో మార్కెట్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి సీతక్క, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు . రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గన్ని బ్యాగుల కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి రేవంత్ రెడ్డి హయాం వరకు ఎప్పుడూ కూడా రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలో రూ. 21 వేల కోట్లతో ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. కరెంటు లేని టైంలో ఉచిత కరెంట్ ఇచ్చి రైతాంగాన్ని ఆదుకున్నామని,సన్న వడ్లకు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. అక్కడక్కడ చిన్న చిన్న సంఘటనలు జరిగితే బీఆర్ఎస్ నాయకులు వాటిని పెద్దగా భూతద్దంలో పెట్టి చూపిస్తున్నారని,మరి వరి వేస్తే ఉరే అని చెప్పినటువంటి విషయాన్ని మర్చిపోయినారా అని ప్రశ్నించారు. రైతులు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని,ఎక్కడ కూడా దళారీల ప్రమేయం లేకుండా,తరుగు తీయకుండా చూడాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కొండెం రవీందర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ఉప సర్పంచ్ అంకం సురేష్, మాజీ ఉప సర్పంచ్ చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి, వనమా శ్రీను, వేణు, కొంగరి నరేందర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉరుములకు ఉలిక్కిపడుతున్న అన్నదాత

**ఆదివారం ఈదురు గాలులతో బెంబేలు**

**పరదాల కోసం పరుగులు**

**వాన పడితే అప్పులపాలే**

**గోవిందరావుపేట మండల రైతుల ఆవేదన**

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలో వరుణుడి భయంతో, రైతన్నలకు కంటిమీద కునుకు కరువైంది. ఉదయం ధాన్యం ఆరబోస్తే, సాయంత్రం ఉరుములు, మెరుపులతో పరుగులు తీసి పరదాలు కప్పాల్సి వస్తోంది. లక్నవరం చెరువు కింద 6000, చెరువు నీళ్లతో, బోర్ల కింద 2000 ఎకరాల్లో రబీ సాగు చేశారు. ఇప్పటికీ సగం ధాన్యం కూడా కేంద్రాలకు చేరలేదు. మండలంలో ఐకెపి11, పిఏసిఎస్10 కేంద్రాల ద్వారా కొనుగోళ్లు జరుగుతున్నాయి. మరో 20 రోజులు వాన పడకుంటే బతికిపోతాం" అని రైతులు వాపోతున్నారు. వర్షం వస్తే పంటంతా బూడిదేనని ఆందోళన చెందుతున్నారు.